★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

CHRISTAVANAADU Telugu Fortnightly, REGD. NEWS PAPER

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**


Published from VISAKHAPATNAM   సంపుటి : 6   సంచిక : 7&8   ఎడిటర్ : వై.కనకరాజు   2012 జనవరి 1-31   పేజీలు : 12   ₹ 10


విశ్వమంతటిలో విశ్వాసము గొప్పది
- **రెవ.క్రిష్టోఫర్ బోడ**
బైబిల్ టివి అధినేత, హైద్రాబాద్


దేవుడు మనుషులను ప్రేమించడానికి, వస్తువులను వాడుకోవడానికి సృష్టించాడు. కాని మనుషులు వస్తువుల్ని ప్రేమిస్తున్నారు. మనుషులను వాడుకుంటున్నారు. - **అవసరాల శ్రీనివాస్...** పిల్లజమిందార్ చిత్రంలో


శత్రువుని, పాపాన్ని ద్వేషిస్తేనే చంపగలం. ఏమాత్రం ప్రేమించినా చంపలేము.
-**బ్రదర్ రత్నకుమార్**, గుంటూరు

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు. మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను


**★ ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు లోకంలో శరీరానుసారంగా జీవించేవారిని వరపుత్రుడనదగునా?! అలా అన్నవారు అన్పించుకున్న వారు శాపాలను కొని తెచ్చుకున్నవారే. జాగ్రత్తసుమా!**

'పరలోకానికి' సంబంధించిన సంగతులను గూర్చి 'నరలోకంలో' అనేక వివాదాలు పుడుతున్నాయి. పుడుతూనే ఉంటాయి. ఇది చరిత్ర చెప్పిన నిజం. అందుకు బైబిలే ఓ సాక్ష్యం.

వివాదాలను రూపుమాపాలంటే అందుక్కారణం కూలంకషంగా ఎరగాలి. సమస్యను సామరస్యంగా పరిష్కరించాలి. అదే దైవిక సంబంధమైనదైతే?! పరిష్కరించేందుకు

2లో...

## క్రీడలను పాఠ్యాంశాల్లో ప్రవేశపెడతాం: సియం



రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి పాఠశాలలో క్రీడలను పాఠ్యాంశంగా ప్రవేశపెట్ట నున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు.

### టూకీగా ...



●బాబ్రీ మసీదు కూల్చి వేత ఒక సంఘటన మాత్రమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ సంఘటన ప్రాముఖ్యమైందని కాని ప్రాచుర్యం పొందిందని అనటం సబబు కాదని స్పష్టం చేసింది.

●మధ్యంతర ఉత్తర్వులతో వైద్య కళాశాలల్లో సీట్లు పెంచడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. సీట్లను పెంచే అధికారం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పాలకవర్గానికి మాత్రమే ఉందని తెలిపింది.



నూతనంగా మంత్రులైన గంటా శ్రీనివాసరావు, రామచంద్రయ్యలతో చిరంజీవి

## ప్రరాపాకు రెండు మంత్రి పదవులు

చిరంజీవి తేదీ సమయం నిర్ణయించారు.. దాన్ని అధిష్టానం అమోదించింది. అనుకున్నది చిరంజీవి సాదించారని ప్రరాపా వర్గీయుల్లో సంతోషం వ్యక్తమవుతుంది.

## ఘనంగా 63వ గణతంత్ర వేడుకలు



దేశవ్యాప్తంగా 63వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉగ్రవాదుల కుట్రలను భగ్నం చేయుటలో మనశక్తి ఎనలేనిది.. ఎదురులేనిది. ఇలాంటి రోజుల్లో కల్లోలం సృష్టించేందుకు ఉగ్రవాదులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అవి ఫలించకుండేట్లు మనం ప్రార్థిస్తూనే ఉన్నాం. దేవుడు తన చిత్తానుసారంగా మన దేశాన్ని కాపాడుతూనే ఉన్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము.

**'ధనాపేక్ష' సమస్త కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి 'నానాబాధలతో' తమ్మును 'తామే పొడుచుకొనిరి'...** 7

**NORTH EAST WEST SOUTH**

## డబ్బుతో సంతోషాన్ని కొనేయొచ్చా...?

డబ్బుతో సంతోషాన్ని ఇట్టే కొనేయవచ్చునంటున్నారు పరిశోధకులు. ఆదాయం అనేది ఓ స్థాయికి చేరిన తర్వాత మనిషి కొత్తగా ఆనందపడేదేమీ ఉండదన్న అభిప్రాయం తప్పన్నది వారి వాదనగా ఉంది. ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 126 దేశాల నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషిస్తే ఈ విషయం రూఢీ అయిందని బ్రిటిష్ మీడియా తెలిపింది.

## భారీ టెలిస్కోప్‌కు భారత్ -చైనా శ్రీకారం


భారత్ - చైనా దేశాలు ఈ దశాబ్దకాలంలో సంయుక్తంగా ప్రపంచంలో అతి పెద్దదైన భారీ టెలిస్కోప్ (హవై టెలిస్కోప్) ను నిర్మిస్తున్నాయి. ఈ రెండు దేశాలు ఖగోళ శాస్త్రంలో విస్తృతమైన పరిశోధనలు చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నాయి. 100 కోట్ల డాలర్లు వీటికి వెచ్చిస్తున్నారు. 10 మీటర్ల పొడవైన ఈ టెలిస్కోప్ ద్వారా ఖగోళంలో అన్ని గ్రహాలను వీక్షించి వాటిపై పరిశోధన చేయవచ్చు..ట!




దేహం మట్టితో చేసిందా? 3
సేవే ప్రథమం
దైవచిత్తానుసారంగా..! 4
లోకాశీర్వాదాలు... ఎందుకోసం?!
క్రీస్తు 'నేడు' పుట్టెనా? లేక 'నాడు' పుట్టెనా? 5
పిల్లలు పుట్టుకతోనే పాపులా?
సరైన సమయం సందర్భాన రక్షణ టి.వి. 'టెలిఫిలిం' 6
అన్నింటికీ ఇదే జవాబు! ఎవరు కాదనగలరు?! 7
ధనం కోసమా లేక దైవం కోసమా?!
ఆల్ఫా పబ్లిక్ స్కూల్ క్రిస్మస్ 8




e సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




*(మొదటిపేజీ తరువాయి...)*

దైవగ్రంథాన్ని దైవచిత్తానుసారంగా ఎరగాలి. అందులో దేవుని మనసుంది. ఆ మనసేంటో ఎరిగిన వారు మాత్రమే ఆయన్ను గూర్చి మిగతా వారికి తెలుపగలరు. దైవ గ్రంథమైన బైబిలు ఎరగాలంటే దేవుని ఆత్మ కలిగుండాలి. ఇందుకు బైబిలే స్వసాక్ష్యమిచ్చుకుంది. అదేదనగా....

★ **ఆత్మానుసారులు ఆత్మ విషయములను 'మనస్కరింతురు'.**

దేవుడు ఆత్మని బైబిలు చెబుతుంది. ఆయాత్మను గూర్చి ఎరగాలంటే శరీరానుసారమైన మనస్సుతో జీవిస్తూ ప్రయాసపడేవారికి సాధ్యం కానిదని చెప్పగలం. ప్రతివారిలోను ఆత్మ ఉందని, అది దేవుడు పెట్టిన దీపమని బైబిలు చదువుతున్నవారికి తెలుసు. ఆయాత్మనే 'ఆర్పకుడి' అని దేవుడు మనల్ని హెచ్చరించిన సంగతీ క్రైస్తవులు బైబిల్లో చదవక మానరు. అందువల్ల దేవుడు మనందరిలో ఉంచిన తన ఆత్మను ఆర్పుకోకుండా ప్రతిదినం వెలిగించుకుంటూ మన వెలుగు లోకాన ప్రకాశింపజేయాలి. ఇందుకు విరుద్ధంగా మీ జీవితాలున్నట్లైతే మీరు క్రైస్తవులు కారు. అట్టివారు కేవలం క్రైస్తవులన్పించుకుంటున్నవారు.

దైవాత్మ చెప్పు సంగతులను ఎరగాలంటే ఆయన మనలో దీపంగా పెట్టిన ఆయన ఆత్మను ఆరిపోకుండా వెలిగించుకోవాలి. ఆ బాధ్యత మనపైనే ఉందన్నది గమనార్హం. ఇలా బ్రతికేవారికే బైబిల్లోగల దేవుని మనస్సు అవగతమౌతుంది. వారే దేవుని ఉద్దేశ్యాలను లోకంలో అందరికీ వినిపిస్తూ కన్పడేట్లు ఆవిష్కరించగలరు. ఇందుకూ బైబిలే సాక్ష్యం.

★ **దేవుని ఆత్మ 'అన్నిటిని' దేవుని 'మర్మములను కూడ' పరిశోధించు చున్నాడు.**

చదివారుగా! దేవుని ఆత్మను ఆర్పుకోక వెలిగించుకుంటూ దినదినానికి తమ ప్రకాశాన్ని లోకాన ప్రసరింపజేసుకున్న వారికి బైబిల్లోగల దేవుని మనస్సు సుళువుగానే అర్థమౌతుంది. అట్టివారు దేవుని దేవునిగానే లోకానికి ప్రకటిస్తారు. దేవునితో ఎవర్నీ సమం చేసేందుకిష్టపడరు. చేయరు కూడా.

లోకంలో జీవించే కొద్దిపాటి జీవితానికే సుఖ భోగాలందించేందుకు ప్రయాసపడువారే ఇష్టారాజ్యంగా వ్రాస్తారు.. చెబుతారు. దేవుని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని లోకంలో శరీరానుసారంగా జీవించేవారితో సమానునిగా చేస్తారు. తద్వారా పొగిడించుకున్నవారూ, పొగడినవారూ శాపగ్రస్తులవుతున్నారు.ఎందుకంటే **నా మహిమను మరి ఎవనికి ఇచ్చువాడనుకానని దేవుడే బైబిల్లో వ్రాయించారు. అలాగే 'ఇతను సమానుడని ఎవని నాతో సమానునిగా చేయుదరనీ'** దేవుడు మనల్ని ప్రశ్నించిందీ చదువగలం. కాబట్టి జాగ్రత్త!

ఈ లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తే ఓ వరం. ఇది బైబిలు సంపూర్ణంగా ప్రకటించింది. అందుకెన్నో రుజువులున్నాయి.. ఆధ్యాత్మికంగా భౌతికంగానూ. అందువల్ల డబ్బుకోసమో, మరింకదేనికోసమో ఎట్టి ప్రలోభాలకు క్రైస్తవులు గురియై ఎవరిని గూర్చి దేవునికి సాటియైనవానిగా, వరపుత్రునిగా చెప్పరు.. వ్రాయరు.

'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చెబుతున్నదదే. 'మనకు కుమారుడను గ్రహించబడెనని' యెషయా గ్రంథంలో వ్రాసింది చదువుతున్నాం. ఆ కుమారుడే యేసుక్రీస్తని క్రొత్త నిబంధన గ్రంథము 'సంపూర్ణంగా' బయల్పరచింది. సర్వలోకులకు తండ్రియైన దేవుడు ఆ కుమారున్నే ఏర్పరచుకొన్నానని చెప్పిన దేవుని మాటను మొదటే ఈ ఆర్టికల్లో మీరు చదివారు. ఇంతగా బైబిల్లో దేవుని మనసు ఆవిష్కారమౌతున్నా అనేకులు గ్రహింపకున్నారెందుకో ఆలోచించాలి. **ఒకడు అదిగో యేసుహస్తం దిగొచ్చుట చూస్తున్నానంటాడు. మరొకామె పిచ్చిపిచ్చి పదాలు వల్లెవేస్తూంటుంది. మరొకడు రాత్రే హస్తం ముట్టిందంటాడు. మరో పిచ్చోడు ఇంకాస్త ముందుకెళ్లి పరలోకానికి ప్రభువే తీసుకెళ్లాడంటాడు. నరకాన్నీ చూసానంటాడు. ప్రభువూ నేనూ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడే మాట్లాడుకొంటామన్నవారూ ఎక్కువే. ప్రభువు చెబితేనే ఇవన్నీ చేస్తున్నానంటాడు ఒకడు. ఈ రాత్రే మరో మార్మాన్ని ప్రభువు వచ్చి చెప్పాడంటాడొక మూర్ఖుడు. క్రొత్త క్రొత్త విషయాలు, ఈ లోకసంబంధ స్థిరచరాస్తుల విషయాలు, కాలేజీల విషయాలు ప్రభువే మాతో చెప్పాడంటూ వాటిని కూర్చుకొంటూ, పోగేసుకుంటూ 'పోతున్నా'రెందరో! ఇవన్నీ దైవసంబంధాలు కావని అందరూ ఎంత వేగంగా ఎరిగితే అంత మంచిది.** దేవుని ఆత్మ దేవుని సంగతులే చెబుతుంది. దేవుని కార్యాలను బయల్పరుస్తుంది. అవి మానవులకందనివి. బైబిలు అట్టి సాక్ష్యాన్నే ఇచ్చింది. పైన చెప్పుకున్నట్లు లోకసంబంధమైన వాటిని గూర్చి దైవాత్మ చెప్పదు, బయల్పరచదు. లోకసంబంధ చరస్థిరాస్థులు మనకంటే ఇతరులకెన్నో ఉన్నాయి. వాటిని వారు మనకంటే ఎక్కువే పొందారు. కాలేజీలున్నాయి. వాటిని నిర్విఘ్నంగా నడుపుతూనే ఉన్నారు.

మనుషులు సుళువుగా చేస్తున్న వాటినే దేవుని ఆత్మ బయల్పరుస్తూ చేయుటకు సహకరిస్తుందా? ఆలోచించాలి. అవి నడుపుటకు, పొందుటకేనా దేవుని ఆత్మ! ఇది చాలా విడ్డూరం.. కాదు కాదు ఘోరం. భౌతికావసరాలకు దైవాత్మ సహాయం కోరేవారు దేవుని మనసెరుగనివారే. ఇతరులకు వారికి తేడాయేలేదు. **దేవుని కార్యాలు బలమైనవి.. ఘనమైనవి. అవి మనలో చేసి లోకానికి చూపుతారు దేవుడు. తద్వారా తన్ను తాను మహిమ పరచుకోవాలనుకుంటారు.** అందుకే యేసు పలికిన మాట మీకోసారి గుర్తుచేస్తున్నా... **మనుష్యులకు 'అసాధ్యమైనది' 'దేవునికి సాధ్యం'.** దేవుడు మనయెడల కలిగున్నదాన్ని మాత్రమే మనజీవితాల్లో నెరవేరేట్లు కోరాలి. అవి అనూహ్యమైనవి అజరామరమైనవని గుర్తించండి. సామాన్యంగా అన్పించేవి, ఇతరులిప్పటికే చేస్తున్నవి, చేయ సంకల్పించినవే మీరూ చేయాలన్న ఉత్సుకత చూపకండి. చూపితే దేవుని కార్యాలు మీ జీవితాల్లో చూడలేరు. దేవుడు ఎవరికీ కన్పడరంటే మనలో చాలా మందికి పట్టరాని కోపమొస్తుంది. ఎందుకంటే అట్టి బోధల్తో కాలం వెల్లబుచ్చేసారిప్పటికే. **ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు'** అని మొదట్లోనే యేసుక్రీస్తుని గూర్చి చదివారుగా..! అప్పుడే దేవుడు మరోమాట కూడా అన్నారు. అదీ చదవండి. ★ **ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి వచ్చెను.**

ఇప్పుడాలోచించి చెప్పండి. తండ్రియైన దేవుడు తన ప్రియకుమారుడైన యేసు మాటను వినమంటున్నారా?' లేక కనబడుతూ చెబుతాడంటున్నారా? దేవుడు వ్రాయించిన మాటలే మనం చదవాలి. వాటిద్వారా దైవచిత్తాన్ని ఎరగాలి. లోకానికి ప్రకటించాలి. బైబిల్లో అనేక చోట్ల వినమనే ఉంది. యేసుకూడా చదవలేదా అనే ప్రశ్నించారు. **ఆయనే ఇప్పటివరకు కనబడి అందరికీ చెప్పేదుంటే ఇక బైబిలెందుకు? వృథాయేగా? కొన్నివందల సంవత్సరాలు దేవుడు 'దీర్ఘశాంతముతో' వేచియుండి లేఖనాలను వ్రాయించి భద్రపరచి ఉంచుట వెర్రితనమేగా? దేవుడు ప్రతిరోజూ ప్రతివానికి కన్పడి చెప్పగల సమర్థుడేగా! అలా కన్పడి చెప్పేబదులు బైబిలెందుకు వ్రాయించారు? ఆలోచించాలి.** ఈ రోజు ఎవరికైనా ఎదైనా క్రొత్త విషయం చెప్పారంటే బైబిల్లో దాన్ని వ్రాయించుట దేవుడు మరచారనేగా అర్థం. మతిమరపువాడు దేవుడెట్లవగలడు? ఆలోచించాలి. కాబట్టి తప్పుడు రాతల్తో, బోధల్తో దేవుని మనతో సమానునిగా చేయకండి.

★ **అందుకు యేసు నీవు దేవుని వరమును - నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు.**

పై వాక్యంద్వారా స్వసాక్ష్యమిచ్చుకున్న మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని వరము. ఆ వరమే మన పాలిట రక్షణకు కారణమైంది. ఇది దేవుని వలన మనకు దయచేయబడిన 'ఉచిత కృప'. ఇది బైబిలు లోకానికి వెల్లడిచేసిన 'సత్యము'. దాన్నెరుగుట మనందరికీ అవశ్యం. ఎరిగినదాన్ని ఇతరులకు తెల్పుటే దేవుని పనిచేయుట. ఆ పని మన బ్రతుకుల్లో శక్తిలోపం లేకుండా చేయాలి. మన నుంచి దేవుడు కోరేదదే. మనం దేవుని చిత్తానుసారం ఈ లోకాన జీవించేందుకే ప్రయత్నించాలి. దేవుడే సహాయకులై నడుపుతారు. అప్పుడు పౌలువలే మనం ఇలా అనగలం..

★ **చెప్పశక్యము కాని 'ఆయనవరమును' గూర్చి 'దేవునికిస్తోత్రము!'**

దేవుని వరమైన యేసుక్రీస్తే దైవ పుత్రునిగా లోకానికి వచ్చి 'శకపురుషుడై' తనయందు అనగా క్రీస్తుశకంలో లోకాన్ని పాలిస్తున్న 'దేవుని వరపుత్రుడే' మన ప్రభువైన యేసుక్రీస్తు.

**పాఠకులకు క్రీస్తుశకం 2012 సంవత్సర శుభాకాంక్షలు.**

## నీ'లో'... ఉన్నదెవరు!

**నీలో దేవుడుంటే... మోసాలు చేయవు, మోసగించబడవు.**
**ఎందుకంటే దేవుడు ఎవర్నీ మోసగించరు. నిన్నెవరిచే మోసగించనివ్వరు. - వైకెయార్**







YouTube లో 'క్రైస్తవనాడు' పాఠకులకో సదవకాశం!

ఇప్పటి వరకు బ్రదర్ వైకెయార్, వైయల్ రవిరాజుల కలం ద్వారా ఆశ్చర్యకర వివరణలు చదివారు.. ఇకముందూ చదువుతూనే ఉంటారు.

**ఐతే ఇకపై వారిని చూస్తూ వారి గలం ద్వారా వినే అవకాశం**
**క్రీ.శ.2012 జనవరి నుంచి...**

బైబిలుపై **ప్రశ్నలకు, సందేహాలకు** బ్రదర్ వైకెయార్ జవాబులు...

బైబిల్లోగల అనేక అంశాలపై ఆశ్చర్యకర వివరణలు...

మీ ప్రశ్నలు, సందేహాలు తెలిపితే వాటికీ లేఖనానుసార వివరణలు...
ఇంటర్‌నెట్ ద్వారా యూట్యూబ్‌లో వీక్షించగలరు.
youtube లోకెళ్లి christavanaadu అని టైప్ చెయ్యండి చాలు!
ప్రస్తుతం రికార్డింగ్ జరుగుతోంది. త్వరలో అప్‌లోడ్ చేస్తాం.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 6 సంచిక : 7 & 8 జనవరి 1-31 2012

# క్రీస్తుశకం 2012



★ **యెహోవా అను నేను దానిని కాపుచేయుచున్నాను. ప్రతి నిమిషమున నేను దానికి నీరు కట్టుచున్నాను. ఎవడును దానిమీదికి రాకుండునట్లు దివారాత్రము దాని కాపాడుచున్నాను.** ఈ వాక్యం ద్వారా 'క్రైస్తవనాడు' యెడల, తద్వారా మన యెడల కృపచూపుచున్న **'దేవునికి స్తోత్రము'**.

రాష్ట్రంలో క్రైస్తవపేపర్లలో 'క్రైస్తవనాడు'ది ఓ ప్రత్యేకశైలి. ఇది మునుపు ఎరుగనిదన్న మీ సాక్ష్యాలే మాకో బలం. బైబిలును గురించి ఏర్పడుతున్న తర్జనబర్జనలెన్నో 'క్రైస్తవనాడు' సునాయాసంగా పరిష్కరించింది. సరైన జవాబులతో విమర్శకుల నోళ్లు మూయించింది. అలాగే గొప్ప బోధకులమన్న భ్రమలోనున్న వారిని సహితం వారి భ్రమ నుంచి బయటకు తీసుకొచ్చింది. లేఖనాలను మర్మములంటూ ఇష్టానుసారంగా చెబుతున్న వారిని గద్దించి సరిచేసింది.. చేస్తూనే ఉంటుంది. గతారేండ్లుగా ఇందుకెన్నో సాక్ష్యాలను 'క్రైస్తవనాడు' కలిగుంది.

దుర్బోధకులెంతటి వారిగా లోకంలో గుర్తింపబడుతున్నా 'క్రైస్తవనాడు' వెరవక వారి బోధల్ని ఖండించింది. సరైన బోధంటే ఎంటో రుచి చూపింది. యేసు మనకిచ్చిన వాక్యాన్ని ఉన్నదున్నట్లు వాక్యమందు ఆసక్తి గలవారికి చేరవేసేందుకే మా ఆరాట పోరాటాలు. అందు తన,మన బేధాలు లేవు. పక్షపాతం ఏకోశాన ఉండదు. ఇది పాఠకులకు నేనిస్తున్న భరోసా. అందుకు తగిన దైవిక జ్ఞానాన్ని దినదినం నేను, నా కుటుంబీకులు దేవుని యొద్ద నుంచి పొందుతూనే ఉన్నాం. ఇదీలోకాన మా కడవరకు సాగాల్సిందే. కావాలంటే **'వచ్చి చూడుడి'**.

★ **పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను.**

పై వాక్యానికనుగుణంగా దేవునిగూర్చి 'క్రైస్తవనాడు' చెబుతుంది. అంతకు ముందే ఆచరించి చూపుతుంది. మా రాతలెట్టివో మా జీవితాలూ అట్టివేనని ప్రభువునందు ధైర్యంగా చెప్పగలం. ఉన్నదాంతోనే సంతృప్తి పొందుటెలాగో క్రీస్తువద్ద నేర్చుకున్నవారం. మేం నేర్చుకున్నదే అనేకులకు తెలిపేందుకు మా శక్తిలోపం లేకుండా కృషిచేస్తున్నాం. లేఖనాల్లో ఉన్న 'సర్వసత్యాన్ని' చెప్పగల ఆత్మను మాకు దయచేసి అద్భుతంగా మమ్మల్ని, తద్వారా మిమ్మల్ని తన పరిచర్యలో వాడుకుంటున్న ప్రేమయైన **'దేవునికి స్తోత్రము'**. తన అమూల్య రక్తంతో విమోచించిన మన ప్రభువైన యేసుక్రీస్తుకు, పరిశుద్ధాత్మునిగా ఆయనతో అన్యోన్య సహవాసం చేసే 'భాగ్యాన్నిచ్చిన' మన తండ్రియైన **'దేవునికి స్తోత్రము'**. ఇట్టి ఘనమైన పరిచర్యలో మీరందరూ పాలివారైనందున మీకు నా వందనాలు. రాబోవు రోజుల్లో సువార్త పక్షాన మరెన్నో కార్యాలు చేసేట్లు మనందర్నీ కాచికాపాడుతున్న తండ్రియైన దేవునికి, ఆయన ప్రియకుమారుడు మన ప్రభువైన యేసుక్రీస్తుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాము.

మనల్ని ఈ లోకాన కాచికాపాడుతూ, పరలోకానికి సిద్ధపరచే 'బైబిలు'ను ఇచ్చిన దేవునికి మరోసారి స్తోత్రము చెల్లిస్తున్నా.

**పాఠకులకు, హితులకు, సన్నిహితులకు, శ్రేయోభిలాషులకు 'క్రైస్తవనాడు' కుటుంబ పక్షాన శుభాభినందనవందనాలు.**

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU ON LINE A/C** *Current Account No.* **: 13 96 111 00 00 00 52**
**Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.**

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 89

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

# దేహం మట్టితో చేసిందా?

నేడు మనిషి తన ఆలోచనలతో ఎన్నో ఉపయోగకరమైనవి, అలాగే హానికరమైనవి ఆవిష్కరిస్తున్నాడు. ఉపయోగకరమైనవి ఎన్నైతే ఉన్నాయో అందుకు ధీటుగానే హానికల్గించేవి కూడా ఉన్నాయి. చివరకు మనిషే నాశనపాత్రుడై మానవ బాంబు రూపంలో విధ్వంసాలు సృష్టిస్తున్నాడు. ఇటువంటివన్నీ పుట్టేది ఆలోచనలోనే. మనిషి ఆలోచనే అభివృద్ధికైనా, నాశననికైనా ప్రధానమైనది. సాధారణంగా ఆలోచన 'బుర్ర'లోనే పుడుతుందని అనుకుంటారు. ఏ పనైనా సఫలీకృతంకాకపోతే 'మట్టిబుర్ర', 'మతిమరుపుబుర్ర'ని అనేకరకాలుగా తిట్టుకొనుట చూస్తున్నాం, వింటున్నాం. నిజంగా మనిషి 'బుర్ర' మట్టైతే పైన చెప్పబడిన ఆవిష్కరణలు జరుగుతాయా? దేవుడు ప్రారంభ నరుని మట్టితో చేసారని, నరునినుండి తీయబడిన ఎముకతో స్త్రీ చేయబడిందని బైబిల్ చెబుతుంది. ఆ తర్వాత ప్రతివారు వారినుండే పుడుతున్నారని చెబుతుంది. ఇది దేవుడు మానవజన్మకు పెట్టిన క్రమమది. టెస్ట్‌ట్యూబ్‌ల ద్వారా పుట్టించేందుకైనా మనిషి అవసరం తప్పనిసరి. చనిపోయిన తరువాత శరీరం శవంగా మారి మట్టైపోతుందనీ బైబిల్లో వ్రాయబడింది. బైబిల్ చెప్పిందే సత్యం. కాని మనిషి జీవించినంతవరకు శరీరం ఓ గొప్ప అద్భుతం. ఎందుకంటే అందున్న దేవుని ఆత్మ వర్ణణాతీతం. ఇది తెలియని కొందరు బ్రతికి ఉన్నా చనిపోయినా మనిషి దేహం మట్టేనని అంటారు. వారిని అవివేకులుగా భావించక వారికి వివేకంతో విశదీకరించాలి. అదెలాగో చదవండి..

చెట్టుతో కాగితాన్ని తయారుచేస్తారు కదా. తయారైయ్యాక కాగితాన్ని కాగితమని అంటామే గాని చెట్టునుండి వచ్చింది కదాయని చెట్టు అనము. అలా పిలుచుట హాస్యాస్పదంగా ఉంటుంది. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.

కాబట్టి దేనినుండి ఏది తయారైందో తెలుసుకొనుట తప్పులేదు కాని ఎందుకు తయారైందో తద్వారా మనకున్న అవసరాలేంటన్నదని గ్రహించుటే ముఖ్యం. కాబట్టి మనిషి వృద్ధిచేసిన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. సమాజశ్రేయస్సు నిమిత్తం మరిన్ని ఆలోచనలు కలగాలని దేవునిని వేడాలి. ఎందుకంటే ఆశీర్వాదాలోచనలు పుట్టించుట దేవుని చిత్తం. దైవపూరితమైన ఆలోచనలు లేకే నేడు లోకాన దుశ్చర్యలు జరుగుతున్నాయి. కడకు వారి దేహంతోనే అనేకులను మట్టుపెడుతున్నారు. నిజంగా దేవుని ఆత్మ నివసించే దేహం కలిగున్నారని వారు ఎరిగుంటే అలా చేయలేరు. దేహం విలువ తెలుసుకొని దేవునికి మహిమార్థంగా లోకాన బ్రతుకుతారు.

మానవ దేహం విలువ తెలుసుకుంటే దేవునికి మహిమార్థంగా బ్రతికేస్తారా? అనే ఆలోచన మీకు కలగొచ్చు. అవుననే అంటాను. అదెలాగో చెప్తున్నా చదవండి...

ఏదైనా వస్తువు కష్టార్జితంతో కొనుక్కొని ధ్వంసం చేయగలమా? చేయలేంగదా. దానిని ఎక్కడపెట్టాలో నిర్ణయించుకొని, అందరి దృష్టి దాని మీద పడి, దాని గూర్చి చర్చించుకోవాలని ఆలోచిస్తాం. అలాగే దేహం విలువ తెలిసిన వారు దానిని గాయపర్చుకోవడం, నాశనం చేసుకోవడంలాంటి దుశ్చర్యలకు పూనుకోరు. ఎదుటివారిని అలా చేయనివ్వరు. ఇది ముమ్మాటికి నిజం. అలా ఎవరాలోచిస్తారో వారిపై దేవుని దృష్టి వెంటనే కేంద్రీకృతమౌతుంది. దేవునిచే ప్రేమించబడతారు. దేవుడు ఒక్కడే. ఆయనే మనకు తండ్రి. మీ దేవుడు మా దేవుడు అనే తారతమ్యాలు, కులమత బేధాలు మనుష్యులకు తప్ప దేవునికి లేవు. కాబట్టి ఆయన అందరిని ప్రేమిస్తారు. ఆ ప్రేమతో అందర్ని సక్రమమార్గాన నడుపుతారు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**వాచ్‌నైట్**


## క్రైస్తవులు ఎదురు చూచేది.. చూడాల్సింది

**యేసుక్రీస్తు మరలా వచ్చే రాకడకోసమా లేక ఇది వరకే వచ్చిపోయిన ఎన్నో రాత్రులవంటి ఓ రాత్రికోసమా? ఆలోచించాలి! -బ్రదర్ వైకెయార్**

***Head Office :*** Flat No. 208, Ramya Residency Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040 Andhra Pradesh, India. **9490266640, 9346960601**
***Branches :*** **MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ **200**. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.



# సేవే ప్రథమం

దైవచిత్తానుసారంగా..!

ప్రతియేటా జనవరి 1న నూతన వత్సరాన్ని అత్యధికులు జరుపుకుంటారు. కొన్ని సాంప్రదాయాల్లో వేరే తేదీల్లో జరుపుకున్ననూ ప్రపంచమంతా జనవరి 1న మాత్రమే నూతన వత్సరంగా పరిగణిస్తారు. హంగులూ, ఆర్భాటాలతో వేడుకలు చేసుకుంటారు. కొంతమంది అదే రోజున సేవాకార్యక్రమాలు చేస్తుంటారు. ఇది లోకాన మంచిదే కావొచ్చు. గాని అలా చేసేవారు మరలా చేసేందుకు సంవత్సరమంతా ఎదురుచూచుట ఒకింత బాధాకరం. వారు కేవలం ఆ రోజుకే ప్రాముఖ్యతనిస్తున్నారని అర్ధమౌతుంది. ఒకవేళ సేవకే ప్రాముఖ్యతనిస్తే రోజులను పరిగణనలోకి తీసుకోరు. వీలున్నప్పుడల్లా సేవచేస్తారు. ఇదే మంచిది. అందుకు విరుద్ధంగా పుట్టినరోజులు, పండుగదినాలు మరెన్నో దినాల పేరట సేవలు చేసేవారూ ఉన్నారు. వీరిని చూచి మరికొందరు ఇదే సేవనుకొని భ్రమలో పడిపోతూ అట్టివారిని అనుసరిస్తూ దినములను ఆచరించేవారిగా మారిపోతున్నారు. క్రీస్తును కలిగియున్న అనేక క్రైస్తవులు కూడా వారిని అనుసరిస్తున్నారు. ఇది ఎంతమాత్రం హర్షించతగ్గదికాదు. ఇలా రోజులకు ప్రాముఖ్యతనిచ్చేవారు ఆ రోజుకోసం ఎదురుచూస్తూ దేవునిని కూడా ఎదురుచూచేట్లు చేస్తున్నారు. మనం చేసే సేవల నిమిత్తం దేవుడు ఆనందించాలే గాని మరలా ఎప్పుడు చేస్తారా అని ఎదురుచూసే పరిస్థితి దేవునికి రాకూడదని ఎరగాలి. యేసుక్రీస్తు, అపోస్తలులు, ప్రవక్తలు ఇలా బైబిల్లో దేవునికోసం బ్రతికిన వారందరూ దేవున్ని ఆనందింపజేసారేగాని ఎదురుచూసేటట్లు ప్రవర్తించలేదు. ఇలా సేవలు చేసినవారు ధనికులనుకుంటే పొరపాటే! అత్యధికశాతంవారు ధనికులు కాదనే బైబిల్ చెబుతుంది. మరినేడు సేవచేస్తున్నామన్నవారిలో అత్యధికులు ధనికులే. ఆ ధనం కూడా అనేకులకు క్రీస్తును బట్టి ఇతరులిచ్చిందే. ఏమీలేని వారే నాడు ఎంతో గొప్పసేవచేస్తే, నేడు అన్నీ ఉన్న వీరు ఇంకెంత సేవ చేయాలో ఆలోచించండి. దేవుని సంతోషింపజేసే సేవ చేయువారందరూ ఈ లోకాన ఘనత పొందుతూ సుఖసంతోషానందాలను అనుభవిస్తూ అనేకులకు సంభ్రమాశ్చర్యాలను కల్గిస్తారు. అట్టి స్థితి మనకు దేవుడు ఇస్తారు.

- వై.ఎల్. రవిరాజు




**01 జనవరి**
- ❖ క్రీ.పూ. 45 లో జూలియన్ క్యాలెండర్ అమల్లోకి వచ్చింది.
- ❖ క్రీ.శ. 404లో రోమ్‌లో ఆఖరి గ్లాడియేటర్ పోరాటం జరిగింది.

**02 జనవరి**
- ❖ క్రీ.శ. 1757లో బెంగాల్‌పై దండెత్తిన రాబర్టుక్లైన్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి కోల్‌కతను ఆక్రమించుకున్నారు.

**03 జనవరి**
- ❖ క్రీ.శ. 1496లో లియొనార్డో డావిన్సీ ఎగిరే యంత్రాన్ని ప్రయోగించి విఫలమయ్యాడు.

**04 జనవరి**
- ❖ క్రీ.శ. గురుత్వాకర్షణ శక్తి గురించి ప్రపంచానికి తెలియజెప్పిన ప్రముఖ శాస్త్రవేత్త ఐజాక్ న్యూటన్ జన్మదినం.

**06 జనవరి**
- ❖ క్రీ.శ. 1847లో సుప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగయ్య అస్తమయం.

**08 జనవరి**
- ❖ క్రీ.శ. 1025లో సుల్తాన్ మహ్మద్ ఘజనీ సోమనాథ్ దేవాలయాన్ని దోచుకొని నేలమట్టం చేయించాడు. స్వయంగా తానే ఆలయంలోని జ్యోతిర్లింగాన్ని ధ్వంసం చేశాడు.

**09 జనవరి**
- ❖ క్రీ.శ. 1922లో నోబెల్ బహుమతి గ్రహీత హరగోవిందఖురానా జననం. నేటికీ ఆయన మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు.

**12 జనవరి**
- ❖ క్రీ.శ.1863లో వివేకానందుడి జన్మదినం. ఈరోజును మన దేశంలో 'జాతీయ యువజన దినోత్సవం (నేషనల్ యూత్ డే) గా జరుపుకొంటాం. వివేకానందుడి అసలు పేరు నరేంద్రనాథ దత్తు.

**13 జనవరి**
- ❖ క్రీ.శ. 1879లో సుమారు 160 దేశాల్లో 40 వేల శాఖలతో అలరారుతున్న 'లయన్స్‌క్లబ్' స్థాపకుడు మెల్విన్‌జోన్స్ (అమెరికా) జన్మదినం. 1917 అక్టోబర్‌లో ఆయన తన మిత్రులతో కలసి లయన్స్ క్లబ్‌ను స్థాపించారు.
- ❖ క్రీ.శ. 1915లో ఇటలీలో సంభవించిన భూకంపం 30వేల మంది మరణించారు.

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## జాతీయ మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా మైనారిటీలకు గల వివిధ పథకాలు



పాస్టర్ కె. సుందర్ రాజు

**<u>ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు :</u>** తల్లిదండ్రులు- గార్డియెన్‌ల ఆదాయం సంవత్సరానికి రూ. 12,000 మించని, ఆర్థికంగా వెనుకబడిన మైనారిటీ విద్యార్థులకు 6 నుండి 10 తరగతుల్లో చదవడానికి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడతాయి. 6 నుండి 10 తరగతులకు వారికి నెలకు రూ. 40/- చొప్పున 10 నెలల వరకు, 9 నుండి 10 వరకు తరగతుల వారికి నెలకు రూ. 50/- చొప్పున 10 నెలల వరకు ఇవ్వబడతాయి.

### 2.మైనారిటీ మహిళలకు డోమ్వ

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మైనారిటీ మహిళలకు డ్వాక్రా పథకం లాగా సామూహిక రుణ పథకాలను కార్పోరేషన్ అమలు చేస్తున్నది. ప్రతి డోమ్వా సంఘానికి ఆరు నెలలు సభ్యులు, పొదుపు చేసి సభ్యుల పొదుపు మొత్తములకు సమానంగా రివాల్వింగ్ గ్రాంట్ రూ.10,000/- గరిష్ట పరిమితికి మించకుండా ఒక మారు కార్పోరేషన్ ఇస్తుంది.

### 3. శిక్షపడిన వ్యక్తుల కుటుంబ సభ్యుల పునరావాసము కొరకు

శిక్షపడిన వ్యక్తుల కుటుంబ సభ్యుల వారి జీవనాధారమునకై స్వయం ఉపాధి కల్పించుకోవడానికి, సంపాదించే వ్యక్తి లేని కారణాన, ఈ పథకం సహాయం అందిస్తుంది.

### 4. ఆరోగ్య శిబిరాలు

**ఏ.** దారిద్ర్యము వలన, సామాజికంగా వెనుకబడడం వలన, సమాచారాన్ని తెలుసుకోగోరు చట్టం పేరు, దాని అమలు?

ఈ చట్టాన్ని సమాచార హక్కు 1005గా పిలుస్తారు. ఈ చట్టం జమ్మూ మరియు కాశ్మీర్ తప్ప మిగిలిన భారతదేశం అంతటా వర్తిస్తుంది.

**నోట్:** ఈ చట్టం 15-6-2006 న భారత రాష్ట్రపతి ఆమోదం పొంది గెజిట్ ఆఫ్ ఇండియా పార్ట్-2 సెక్షన్, సి.నెం. 25లో 21-6-2005న ముద్రించబడినది. కొన్ని నిర్వచనాలు :

**ఏ.** అప్రోప్రియేట్ ప్రభుత్వం అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేత ఏర్పడిన, కాన్‌స్టిట్యూట్ చేయబడిన, కంట్రోల్ చేయబడే సంస్థ లేక డైరెక్ట్‌గా లేక పరోక్షంగా బాగా ఆర్థిక సహాయం పొందే పబ్లిక్ ఆదార్టి.

**బి.** సెంట్రల్ సమాచార కమీషన్ అంటే 12వ సెక్షన్ (1) వ సబ్ సెక్షన్ క్రింద ఏర్పడిన కమీషన్. ఇందులో ఒక ఛీఫ్ సమాచార కమీషనర్, 10 మందికి మించకుండా సెంట్రల్ సమాచార కమీషనర్‌లు ఉంటారు.

**సి.** సెంట్రల్ పబ్లిక్ సమాచార ఆఫీసర్ అంటే ప్రతి పబ్లిక్ ఆథార్టి. ఈ చట్టం క్రింద ప్రతి ఆఫీస్, అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌లో సమాచారం కోరగానే ఇవ్వడానికి నిర్ణయింపబడిన సెంట్రల్ లేక రాష్ట్ర పబ్లిక్ సమాచారం ఆఫీసర్.

**డి.** ఛీఫ్ సమాచార కమీషనర్ అంటే సెక్షన్ 12(3) క్రింద రాష్ట్రపతి చే నియమింపబడినవారు.


ప్రధాన న్యాయమూర్తులు, రాజ్యాంగంచే ఏర్పడిన అథార్టిల ప్రెసిడెంట్ లేక గవర్నర్, ఆడ్మినిస్ట్రేటర్.

**ఇ.** సమాచారం అంటే ఏఫారంలో ఉన్నా రికార్డు, ఆర్డర్స్, లాగ్ బుక్స్, కాంట్రాక్ట్‌లు, రిపోర్టులు, పేపర్లు, శాంపిల్స్, మోడల్స్, ఎలక్ట్రానిక్ ఫారంలో ఉన్న మెటీరియల్, పబ్లిక్ అథార్టి చేత పొందదగిన ఏ ప్రయివేట్ బాడీకి చెందిన సమాచారం మొదలగు అంశాలు.

**ఏ.పి. సమాచార కమీషన్ అడ్రస్ :**
**ఏ.పి. రాష్ట్రసమాచార కమీషన్,**
**అసెంబ్లీ ఎదురుగా, హాకా భవన్,**
**హైదరాబాదు.**

(మిగతా వచ్చే సంచికలో...)

మరిన్ని వివరాలున్న
**'నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం'**
పుస్తకం కావాలన్నా, పాస్టర్ సుందర్‌రాజుగారిని కలవాలన్నా....
**పాస్టర్ కె. సుందర్‌రాజు**
ఫౌండర్ & ప్రెసిడెంట్ : ఆల్ క్రిస్టియన్ రైట్స్,
స్వర్ణముఖి నగర్ (తెట్టు),
శ్రీకాళహస్తి - 517 644




నీ కట్టడాలను నీవెంతగా ప్రేమిస్తావో అంతకు మించిన ప్రేమ ఆయనచే నిర్మితమైన మన శరీరంపై ఆయనకుంటుంది. కాబట్టి ఆయన మన శరీరాన్ని రక్షించగలరు.. రక్షిస్తారు.. రక్షిస్తూనే ఉన్నారు. దాన్ని నిలబెట్టుకోవాలన్నా, కాపాడుకోవాలన్నా ఆయన ఉగ్రత రాకుండా చూచుకోవాలి. అందుకు చేయాల్సింది చాలా సుళువే! ఈ శరీరంతో ఆయన వల్ల ఇవ్వబడింది ఆయనకోసం, అక్కరలు గల అనేకులకోసం ఖర్చుచేయడమే. దేవుని ప్రేమించు వారికిది చాలా సుళువు. కానీ లోకాన్ని ప్రేమించు వారికది బహుకష్టం. ఇట్టివారు తమకివ్వబడినవి అనుభవించక అర్థాంతరంగా లోకాన్ని వీడుతారు. అందుక్కారణం వారికి దైవరక్షణ, శిక్షణ లేకుండుటేనన్నది బైబిలు చదివి గ్రహించేవారికి, దేవుని లేఖనాలను నిరంతరం ధ్యానించేవారికి ఇట్టే తెలుస్తుంది.




-ఎడిటర్

# లోకాశీర్వాదాలు... ఎందుకోసం?!

● డబ్బు ఉండడం గొప్ప విషయంగాదు... దాన్ని సద్వినియోగం చేసే విధంగా ఖర్చు చేయడమే 'ఆశీర్వాదం'.

● బిల్డింగులైనా, ప్యాలెస్‌లైనా ఉండడం గొప్ప విషయంగాదు.. వాటిలో శాంతి సమాధానాలతో నివసించుటే 'ఆశీర్వాదం'

● డైనింగ్ టేబుల్‌పై అన్ని రకాల వంటకాలుండుట గొప్పగాదు.. వాటిని తినేందుకు సమయం, ఆరోగ్యం ఉండుటే 'ఆశీర్వాదం'.

● కార్లు తదితర చరాస్తులుంటే ఏం లాభం? వాటిలో ఆనందంగా తిరుగుతూంటేనే ఆశీర్వాదం.

పై వాటి లాంటి భౌతికావసరాలకు ఉపయోగమైనవి ఎన్ని ఉన్నా వాటిని ఉపయోగపర్చుకుంటూ వాటియందు ఆనందించుటే 'ఆశీర్వాదం'.


ఇది కేవలం దేవుని కృపచేతనే లభించునన్నది బైబిలు చెబుతుంది. 'నరలోకంలో' ఇట్టి ఆధిక్యతలు కలిగి వాటిని అనుభవించని వారు ఎందరో గలరు. అట్టివారు 'పరలోక' ఆశీర్వాదాన్ని గూర్చి ఏం చెప్పగలరు? అనుభవించగలరు? ఆలోచించాలి. ఇహమందు ధనవంతులైన వారందరూ ఈ విషయాన్ని కాస్త చెవినపెట్టాలి. మీకివ్వబడిన ప్రతి విధమైన భౌతికాశీర్వాదం మీతోబాటు అనేకమంది అక్కరలు గలవారికి సహకారమవాలి. ధనాన్ని మీరు సద్వినియోగపరచ సమర్థులన్న నమ్మకంతోనే దేవుడు మీ అవసరాలకు మించి ఇచ్చారని గ్రహించండి. మనపైగల దేవుని నమ్మకాన్ని వమ్ముచేయక 'నా ఉద్దేశ్యాలన్నియు సఫలపరచావు' అని దేవుడే మన గురించి చెప్పే విధంగా ఉండాలని మరింత ఆశిస్తూన్న... క్రీస్తునందు తోటి సహోదర, సహోదరీలు.







## క్రీస్తు 'నేడు' పుట్టెనా? లేక 'నాడు' పుట్టెనా?




'క్రీస్తు 'నేడు' పుట్టెను హల్లెలూయ' అని గతనెలలో చాలాసార్లు వినుంటారు. రకరకాల స్టిక్కర్లు, బ్రోచర్లు చూచే ఉంటారు.

ఇంతకూ క్రీస్తు పుట్టింది నేడా? నాడా? చెప్పండి!

యేసుక్రీస్తు పుట్టుక ఆశ్చర్యం, అద్భుతం. ఇది బైబిలు చెప్పిన నిజం. ఆయన పుట్టుక చరిత్ర సత్యం. చరిత్రలో కాలాన్ని క్రీస్తుపూర్వంగా, క్రీస్తుశకంగా విభాగించిన వ్యక్తి. మనకాయన దేవుని శక్తి. లోకాన 'శకపురుషుడు'. మరొకరికి ఇవ్వశక్యంకాని శకపురుషుడన్న బిరుదాంకితుడు. మనకు 'దైవకుమారుడు.' లోకానికి 'రక్షకుడని' మనచే ప్రకటించబడవలసినవారు. ఇంతచరిత్ర సత్యాన్ని, దైవ నిగూఢాంశాన్నీ మరుగున పరుస్తూ ఇంకె న్నాళ్లు క్రీస్తు 'నేడు' పుట్టెనంటూ కాలం వెళ్లబుచ్చుతారు? తెలియనంతకాలం కొంచెం దెబ్బలేనని భరోసా బైబిలిస్తుంది. దానికి శిక్ష కొంచెమేనట. తెలిసి చేస్తే అనేక దెబ్బలంటుంది. జాగ్రత్తసుమా! లోకం ఒప్పుకున్న చరిత్ర పురుషుని అవివేకంగా ప్రవర్తించి 'నేడు' పుట్టెననకండి. ఆయన పుట్టింది 'నాడు'. దాన్ని దానిలానే కనీసం ఉండ నివ్వండి. లోకం ఎరిగినట్లైనా మనలో అనేకులు క్రీస్తును ఎరుగకుండుట కడుశోచనీయం. ప్రతీయేటా క్రీస్తు 'నేడు పుట్టెను' అనగా మా హృదయాల్లో పుట్టెననుకుంటూ బ్రతికేస్తారా? ఈ సంవత్సరం పుడితే, క్రిందటి సంవత్సరం ఇలాగే మీ హృదయాల్లో పుట్టిన క్రీస్తు చనిపోయినట్లేనా? అందుకే మరలా ఈ సంవత్సరం క్రీస్తు నేడు పుట్టెనంటున్నారా? ఆలోచించాలి. దేవుని యెదుట సరిచేసుకోండి. - ప్రేమతో బ్రదర్ వై. కనకరాజు

**లోకోక్తి : ◆ తేనెను సంగ్రహించు తేనెటీగ పూలను, సువాసనను కళంకం చేయదు. - బుద్ధుడు**




◆ రెండు గంటల నిడివి ఉన్న సినిమాకి 10,800 అడుగుల ఫిల్మ్ అవసరం.

◆ ఒక పౌండు చీజ్ తయారుచేయటానికి పది పౌండ్ల పాలు అవసరం.

◆ పాకే వయసులో చిన్న పిల్లలు ఇల్లంతా పాకుతుంటారు కదా. అలా వాళ్లు పాకే దూరం రోజుకు రెండువందల మీటర్లు ఉంటుందట.

◆ బకింగ్‌హాం ప్యాలెస్‌ను నాలుగో విలియం అమ్మకాలకి పెడితే కొనడానికి ఎవరూ ముందుకు రాలేదు.

◆ కొన్ని రకాల పెన్సిళ్ల చివర రబ్బరును పట్టి ఉంచడానికి ఒక మెటల్‌బాండ్ ఉంటుంది. దాన్ని 'ఫెర్రూల్' అంటారు.



◆ స్టాచ్యూ ఆఫ్ లిబర్టీకి పాదరక్షలు తొడగాలన్న ఆలోచనేమైనా మీకొస్తే 879 నెంబరు సైజు చెప్పులు కొనాల్సి ఉంటుంది.



◆ షేక్స్పియర్ కూతురుకు చదువురాదనే విషయం చాలా మందికి తెలియదు. గొప్ప నాటక రచయితగా, సాహితీవేత్తగా పేరు సంపాదించుకున్న ఆయన కూతురు చదువుకోకపోవడం ఒక విచిత్రమే.

◆ ప్రపంచంలోని బంగారపు గనుల్లో ఇరవై శాతం దక్షిణాఫ్రికాలోనే ఉన్నాయి.

◆ ఉడుతలు నేలమీద పరుగెత్తినదానికంటే వేగంగా చెట్లు ఎక్కగలవు.

◆ ఈజిప్టు రాణి క్లియోపాత్రా గ్రీసు దేశస్థురాలు.

◆ రెయిన్‌డీర్ పాలల్లో ఆవుపాలలోకంటే ఎక్కువ కొవ్వు ఉంటుంది.

◆ మానవాళి పండించిన అతి ప్రాచీన కూరగాయ బఠానీ.

◆ భూమ్మీది మొత్తం జలరాశిలో శుభ్రమైన నీరు రెండుశాతాన్ని మించదు.

◆ ప్రముఖ తత్వవేత్త కార్ల్‌మార్క్స్ 'న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్'కు కొంతకాలం విలేఖరిగా పనిచేశారు.


◆ ఉష్టపక్షి కన్ను దాని మెదడు కంటే పెద్దదిగా ఉంటుంది.

◆ యూరప్‌లో ఒకప్పుడు సిఫిలిస్ వ్యాధిని గ్రేట్‌పాక్స్‌గా వ్యవహరించేవారు.

◆ పొద్దున్నే మెలకువ వచ్చీరాని స్థితిని ఆంగ్లంలో 'డైసేనియా' అంటారు.

◆ తమకు బాగా సుపరిచితులైన వారి ముఖాల్నే గుర్తుపట్టలేని స్థితిని 'ప్రోసోపాగ్నోసియా' అంటారు. ఈ వ్యాధికి గురైనవారు ఒక్కోసారి అద్దంలో చూసుకున్నప్పుడు తమ ముఖాన్ని తామే గుర్తుపట్టలేరు.


◆ మొదటి ఎలిజబెత్ రాణి గులాబీలను చూస్తే భయపడేది. ఇది అంతోఫోబియా వ్యాధి.




◆ పాఠశాలల్లో బ్లాక్‌బోర్డు ఉపయోగించి బోధించటం 1714లో ప్రారంభమైంది.

◆ మనం నోటితో గాలి పీల్చుకోగలం. కానీ గుర్రాలు అలా పీల్చుకోలేవు.

◆ రోమన్ చక్రవర్తి కలిగ్యులా తన రాజ్యంలోని దేవతల విగ్రహాల తలలు తీసేసి వాటిని తన రూపంలోని తల భాగాలతో భర్తీచేశాడు.






***లోకోక్తి :***

◆ జీవితంలో అపూర్వ అభరణం వినయం.

◆ మంచి దస్తూరిని అలవాటు చేసుకోవడం విద్యాభ్యాసంలో ఒక భాగం. -మహాత్మాగాంధీ

◆ ఏదీ తనంత తానే నీ దరికి రాదు. శోధించి సాధించాలి. - శ్రీశ్రీ



# పిల్లలు పుట్టుకతోనే పాపులా?

★ **జీవముగల మన దేవుని మాటలను, సైన్యములకధిపతియు దేవుడునగు యెహోవా మాటలను మీరు అపార్థము చేసితిరి; కాగా ఎవని మాట వానికే భారమగును.**

మనుష్యులందరూ దేవుని పిల్లలు. వారు జన్మత: పాపులు కారు. పాపులని బోధించువారే దుర్బోధకులు. బైబిల్లోగల దేవుని మనసెరుగని భ్రష్టులు. పుట్టుకతోనే పాపులమని మనల్ని గూర్చి బైబిల్లో ఎక్కడా వ్రాయించలేదు దేవుడు. అది గమనించక అక్కడక్కడగల కొన్ని వచనాల్ని అపార్థం చేసుకొని, వాటినైనా కనీసం చదివి గ్రహింపక అనేకులు ఇట్టి దుర్మార్గపు బోధలు చేస్తున్నారు. దీనిపై వివరణ ఇచ్చే ముందు దుర్బోధకులు 'క్రైస్తవనాడు' వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పగలరేమోనని అడిగి చూడమని పాఠకులకు తెలుపుతున్నాం. 'క్రైస్తవనాడు' డిసెంబర్ 16-31 పేపర్లో వ్రాసింది లేఖన 'సత్యం'. పిల్లలు పుట్టుకతోనే పాపులు కారని మరోసారి చెబుతున్నా!

**'క్రైస్తవనాడు' ప్రశ్నలు :**

1. చిన్న పిల్లల్ని ఆటంకపరచకుడి అని మన ప్రభువైన యేసు పలికారు. దేవుని రాజ్యం ఈలాంటి వారిదేనని కూడా చెప్పారు. వారే పాపులైతే దేవుని రాజ్యం పాపులదా? యేసు చెప్పింది అబద్ధమా?

2. నీతిమంతుడైన హేబేలు రక్తం మొదలుకొని... అంటూ యేసు హేబేలును నీతిమంతుడన్నారు. హేబేలు ఆదాముకు కుమారుడు. ఆదాము కుమారునికే ఆదాము చేసిన పాపము అంటలేదు. వారసత్వంగా సంక్రమించనూలేదు. కాబట్టే హేబేలును ప్రభువు నీతిమంతునిగా మనకు తెలిపారు. ఆదాము చేసిన పాపము ఆయన కుమారుడైన హేబేలుకే అంటనప్పుడు, లేక సంక్రమించనప్పుడు ఎన్నో తరాల తర్వాత పుట్టిన మనకెలా ఆ పాపం సంక్రమిస్తుంది?

3. సువార్తలో 'వీడు గుడ్డివాడై పుట్టుటకు కారణం వీడా, వీడి తల్లిదండ్రులు చేసిన పాపమా? అని యేసుని నాటి ప్రజలడిగారు. దానికాయనేమన్నారు... 'వీడు గాని, వీని కన్నవారుగాని చేసిన పాపం వల్ల వీడు గుడ్డివానిగా పుట్టలేదన్నారు. అంటే యేసుకి మనుష్యులు జన్మతోనే పాపులన్నది తెలియదా? ఆయనకే తెలియంది ఈ భ్రష్టబోధకులకెలా తెల్సిందో?

ప్రస్తుతానికి ఇవి చాలని నా నమ్మకం. మనుషులు జన్మతోనే పాపులని కొందరు భ్రష్టబోధకులు బోధించుటకు కారణమైన కొన్ని లేఖనాలు, వాటి గూఢార్థ వివరణలు రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో చదవండి. భ్రష్టబోధకులను గ్రుడ్డిగా అనుసరిస్తున్నవారు గ్రుడ్డివాళ్లే. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవచూపితే వారు గుంటలో పడుదురన్న యేసు మాట అట్టివారి యెడల నెరవేరుతుంది. కొందర్లో చూస్తూనే ఉన్నాం. - బ్రదర్ వైకెయార్

## సరైన సమయం సందర్భాన రక్షణ టి.వి. 'టెలిఫిలిం'


క్రిస్మస్‌నాడు రక్షణ టి.వి. ప్రసారంచేసిన 'టెలిఫిలిం' ఎందరికో కనువిప్పు. దాన్ని ప్రసారం చేసిన సమయం, సందర్భం ఎన్నదగింది. క్రైస్తవకుంటుంబాల్లో పుట్టినంతమాత్రన పరలోకార్హులము కామన్న సందేశం వీక్షకుల్లో ఫలించక మానదు. 'వేషధారణ బ్రతుకులు' కుటుంబాల్లో ఎలా ఉంటాయో చూపిన విధానం ఆకట్టుకుంది. ఆలోచింపజేసింది. మరణం దేవునికిష్టమైనది కాదుగాని మార్పు ఆయనకిష్టమైనదన్న ముగింపూ ఆ టెలిఫిలింలో ఉంది. 'పీటర్ దంపతుల' ప్రవర్తన, మార్పు అట్టివారందర్లోనూ రావాలి. అదే ఆ టెలిఫిలిం వారికోరిక. ఓ మంచి టెలిఫిలింను డిసెంబర్ 25న ప్రసారం చేసి, సమయాసందర్భాలను తగురీతిన ఉయోగించుకుందని రక్షణ టివి చూచిన వారెందరో 'క్రైస్తవనాడు'తో పంచుకున్నారు. ప్రసారం చేసిన వారికి, నిర్మాత, సాంకేతిక నిపుణులకు 'క్రైస్తవనాడు' అభినందనలు తెలుపుతోంది.

# పెండ్లివిందు



**సహోదరి వివేకవతి. జో**
విజయనగరం

అంగరంగ వైభోగం ఆ పెండ్లిఇంట
అత్యుత్సాహం అతిథులందరిలో
అతి సుందరం అతిమనోహరం ఆ పెండ్లి జంట
చూచేవారికి కన్నులపంట
అన్నింట ఘనమైనది కళ్యాణం, కమనీయం
పిల్లగాంఢ్ర కేరింతలో ప్రక్క
గానాబజానాల సందడో ప్రక్క
షడ్రసోపేతములైన రుచుల ఘుమఘుమలు
అతిగ ఆదరించేవారి భుక్తాయాసం
క్రీస్తు ప్రభువులవారికి సైతం అదిందా ఆహ్వానం
శిశ్యబృందముతో తరలివచ్చిరి ఆ కానాఊపిరికి
ఉల్లాస భరితం అందరి మనసులు
ఆ శుభ ఘడియలో విందు మధ్యలో ఓ కలకలంరేగింది
ద్రాక్షరసం అడుగంటి పోయింది
యజమాని వందనం చిన్నబోయె
అతిథిమర్యాదలకు అవరోధం
అంత జనని మరియమ్మ మదిలోమెలిందో చిరు ఆశ
కువమారుడేసుకు విషయం చెబితేచాలనుకుంది
దైవకుమారుడున్నచోట లోటేమిటి? అనుకున్నదేమో!
తడవు చేయక చెప్పనే చెప్పింది తనయునికి
నమ్మకమే ఆమె మనో ధైర్యం
తన సమయం ఇంకా ఆసన్నంకాలేదు అన్న తనయుని మాట
మనసుకు ఊరటకల్గింది
సమయం రానే వచ్చింది
ఖాలియైన రాతి పీపాలన్ని నీటితో నింపమనియె
ఉత్కంట నెలకొంది ఆ సమయాన
ఓ మహత్తు జరిగిందా సమయాన
నీటితో నింపిన పీపాలన్ని రుచ్యమైన ద్రాక్షారసంతో నిండసాగె
పాఠకా! నీవుసైతం, నేను సైతం
ప్రభుని వాక్కులోని మాదుర్యం చవిచూడాలంటే
క్రీస్తుతోడి అన్యోన్యతలో పరిపూర్ణంగాసాగాలి
అప్పుడే కోకొల్లలుగా ఆధ్యాత్మిక దీవెనలు పొంగి పొరలుతాయి
పావనుడేసుని చెంతకు చేరి విన్నపాలు విన్నవించుకుందామా!




***టిప్స్*** ● ఆకుపచ్చగా ఉండే కాయగూరలను వండేటప్పుడు నూనెలో చిటికెడు పసుపువేస్తే వండాక వాటి సహజరంగు నిలిచే ఉంటుంది.

● భోజనం అయిన తర్వాత చిన్న బెల్లం ముక్కను నమిలితే ఉదరంలో వాయువు చేరదు.

● గంధం పొడిలో నీటి చుక్కలు వేసి హారతి కర్పూరాన్ని కలిపి ఆ పేస్టును మొటిమల మీద రాస్తే మొటిమలు తర్వాత మచ్చలు తగ్గిపోతాయి.

● ఇడ్లీపిండి, దోసెల పిండి నిల్వ ఉంచితే పులవకుండా ఉండాలంటే ఆ పిండిలో రెండు, మూడు పచ్చిమిరపకాయలు వేసి ఉంచాలి.

● కళ్ళజోడు అద్దాలమీద ఒక చుక్క వెనిగర్ వేసి మెత్తని బట్టతో లేదా పేపర్‌తో తుడిస్తే శుభ్రంగా ఉంటాయి.

## నమ్మాలి మీరు..!

డబ్బులకోసం విదేశాలు పరుగులు తీస్తున్న క్రైస్తవులన్పించుకుంటున్నవారు ఎక్కువగానే ఉన్నారు. ఇలా దండుకునేది యేసుక్రీస్తు పేరటే. కానీ బైబిల్లో ఏదైనా ప్రశ్నలొస్తే మాత్రం పలాయనం చిత్తగించేవారూ వీరే. వాక్యమైన యేసుని నేర్చుకొనేందుకు వీరికుండదు ఆరాటం. సాతాను సంబంధమైన ధనాపేక్షకే వీరి బ్రతుకులో ఉంటుంది పోరాటం. అట్టి వారందరూ దేవుని సంబంధులు కారు, వారు దుష్టుని సంబధులే.

## ఆచరించాలి మరి..!



# అన్నింటికీ ఇదే జవాబు!

**'క్రైస్తవనాడు' ఇప్పటికే ఎన్నో సంచలనాత్మక వివరణలను బైబిలును బట్టి ఇచ్చింది. మరెన్నో హెచ్చరికలనూ బైబిలును బట్టే చేసింది. అందుక్కారణం బైబిల్లోగల దైవోద్దేశాలేనన్నది సత్యదూరంకాదు. అవి ఎందర్నో పురిగొల్పాయి. మరెందర్నో హెచ్చరించాయి. వాక్యాసక్తులను మాత్రం దేవునిలో మరింత బలపర్చాయి. చాలా విషయాలపై 'త్వరలో' అంటూ ఎన్నోసార్లు మీరు 'క్రైస్తవనాడు'లో చూచే ఉంటారు. వాటిని వీలునుబట్టి ఇస్తూనే ఉన్నాం. ఇస్తూనే ఉంటాం. అవి మీకు సరిపోలేదనిపిస్తే...**

**అన్నింటికీ ఇదే జవాబు!**

## ఎవరు కాదనగలరు?!

– వైకెయార్

మనలో కొందరు జ్ఞానులమంటూ వారి బుర్రలోకొచ్చిందంతా చెప్పేస్తుంటారు. మరికొందరు స్వస్థతలు చేసేస్తున్నామంటుంటారు. ఇంకొందరు తమ దిక్కుమాలిన సాక్ష్యాలతో అనేకులు ప్రభువును నమ్మారంటారు.

పై కోవకు చెందిన వారందరూ బైబిల్లోగల దేవుని మనసెరుగని వారే! ఆశ్చర్యపోకండి!! ఇది నిజం. యేసు దేవుని జ్ఞానమని బైబిలు సాక్ష్యమిస్తుంది. ఆయన కేవలం జ్ఞానాన్నే బోధించలేదు. ఎందర్నో స్వస్థపరచారు. ఎందరికో ఆహారం పెట్టారు. మరెందరికో రెండు వస్త్రాలుంటే ఒకటి ఇచ్చేయమన్నారు. ఇది దేవుని చిత్తం. జ్ఞానాన్ని చెబుతున్నామని డబ్బాకొట్టుకుంటున్న వారెవరైనా తమకున్న దాంతో యేసులా అక్కరగల వారందరికీ సహకరిస్తున్నారంటారా? ఆలోచించండి!

జ్ఞానులమని చెప్పుకుంటూ బుద్ధిహీనుల్లా ఆస్తులు పోగేసుకుంటున్నారు. అంతస్తులను నిర్మించుకుంటున్నారు. విలాసాలు వెలగబెడుతున్నారు. యేసును మాదిరిగా తీసుకున్న వారెవరైనా ఇలానే చేస్తారా? ఎట్టి పరిస్థితుల్లోను చేయరు. అందుకు సాక్ష్యం యేసు, శిష్యులైన నాటి అపోస్తలుల జీవన విధానమే. వారెవరూ అంతస్తులు నిర్మించుకోలేదు. ఆత్మలను సంపాదించుటకే ప్రయాసపడ్డారు.

అలాగే స్వస్థతా వరాలు గల భక్తులమంటూ చెప్పుకునే వారికే స్వస్థతలేకుండుట చూడగలుగుతున్నాం. అసలు వీరు స్వస్థత చేయగలరా? ఎట్టి పరిస్థితుల్లోనూ చేయలేరు. ఇందుకు నాకు బైబిలే ఆధారం. ఒకవేళ ఎవరైనా చేస్తామంటే చేయలేరని నిరూపించేందుకు నేను రెఢీ. అమాయకులను మోసగించేందుకు, తమ పబ్బం గడుపుకునేందుకే ఇట్టి వారు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. స్వస్థపరచేవారు దేవుడే. ఆయన మనల్ని తన చిత్తానుసారం స్వస్థపరుస్తూ వాడుకుంటారు. అందుకు ఇటువంటి దౌర్భాగ్యపు మధ్యవర్తులు అనవసరం.

ఇక సాక్ష్యాలంటూ ప్రతి చెత్త సరుకున్నవారూ బయల్దేరుతూ తమ దిక్కుమాలిన సాక్ష్యాలు చెబుతుంటారు. ఆ సాక్ష్యలవల్ల ఎందరో ప్రభువును నమ్మారంటూ భ్రమపరుస్తుంటారు. దేవుడు మనల్ని తమకు సాక్షులుగా ఉండమన్నారే గాని మీ సాక్ష్యాలు మీరు చెప్పుకోండని అనలేదు. మన సాక్ష్యాలు ఎవరి మనసుల్నీ మార్చలేవు. అలా మారిస్తే బైబిల్లోగల "వినుట వలన విశ్వాసం కలుగును. ఆ వినుట క్రీస్తును గూర్చిన మాట' అని వ్రాయబడి ఉండకపోను. నీ సాక్ష్యం, నా సాక్ష్యం ఎవర్నీ మార్చలేదని బైబిలు చెబుతుంది. క్రీస్తును గూర్చిన మాట మాత్రమే మారుస్తుందని బైబిలు ఇంత ఖరాఖండిగా చెబుతుంటే, దాన్ని తోసిరాజని చెత్త సాక్ష్యాలు చెబుతూ, అమాయక విశ్వాసుల్ని బురిడీ కొట్టిస్తూ దర్పం వెలగబెడుతున్న వీరినేమనాలి? సాతాను తంత్రానికి పడిపోయిన వాళ్లేగా వీరు. ఇట్టి వారి జీవితాలు చూస్తే మొదటికంటే కాలంగడుసున్న కొలదీ వారు తమ జీవితంలో ఎలా దిగజారిపోతుంటారో గమనించగలం. ఇక్కడో మాట చెబుతున్నా..!

**స్వస్థతనిస్తాయంటూ నూనె డబ్బాలు, రుమాళ్లు అమ్మేవారు ధౌర్భాగ్యులు.. మోసగాళ్లు. ఆ మోసగాళ్ల బారిన పడొద్దని తెలియజేస్తున్నాం.**

***సంపూర్ణ వివరాలు వచ్చే నెల్లో...***

క్రైస్తవునిగా మారిన ప్రతివారి జీవితానికో గొప్ప సాక్షముండక మానదు. ఇది గమనించక వారిది గొప్ప సాక్ష్యం బ్రదర్, ఈవెది గొప్పసాక్ష్యం బ్రదర్ అంటూ అట్టి వారిని పొగడే వారెక్కువైపోతున్నారు. వారిని పొగడే బదులు తమ సాక్ష్యం ఎంత గొప్పదో గమనించుకోవాలి. దాన్ని నిలబెట్టుకొంటూ ఉంటే క్రీస్తుకు మనమే సాక్ష్యులం. ఆ సాక్ష్యాన్ని కూడా లోకమే చెప్పాలి. అపుడే మన ద్వారా దేవునికి మహిమ. ఎవరికి వారే చెప్పుకుంటే అవి సొంతడబ్బాలే.

వీలును బట్టి రాబోవు 'క్రైస్తవనాడు పేపర్లలో" దీన్ని మరింత విస్తరిస్తూ వ్రాస్తా!

దుర్బోధకులు ఎంతటి వారైనా 'క్రైస్తవనాడు' ఖాతరు చెయ్యదు. ఢీ కొట్టేందుకు వెరువదు. దేవుని మాటల్లోగల భావం అందరికీ సుళువుగా అవగాహనయ్యేందుకు నిరంతరం శ్రమిస్తుంటాం. దేవుని వాక్యం కోసం, అందున్న సర్వసత్యం కోసం 'క్రైస్తవనాడు' ఎల్లప్పుడూ సిద్ధమే. ఆ మాత్రం లేఖన జ్ఞానం 'క్రైస్తవనాడు' కుటుంబానికుంది. అందుకు మా రాతలే సాక్ష్యాలు. 'క్రైస్తవ్యంపై లోకంలో ఉన్నవారెందరికోగల ఏహ్యాభావాన్ని తొలిగించుటలో పాఠకులందరూ మాకు మరింత సహకరించాలని కోరుతున్నాం. 'క్రైస్తవనాడు' కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకుంటారనే నముతున్నా.

బైబిల్లోగల అనేక విషయాలపై మీకే ప్రశ్నలున్నా, సందేహాలు ఉత్పన్నమైనా మాకు వ్రాయండి.




### క్రీస్తునందలి మానవులు

- ✒ పాప క్షమాపణతో పవిత్రునిగా చేయబడును అపో.కా.2:38, 1యోహాను1:7.
- ✒ ఆత్మ సంబధమైన దేవుని ప్రతి ఆశీర్వాదము అనుగ్రహించబడును. ఎఫెస్సీ1:3
- ✒ ఏ శిక్షావిధియు లేక దేవునితో సమాధానము కలిగియుండును. రోమా5:1. 8:1.
- ✒ ప్రార్థించుటకు హక్కు ధారుడు. 1పేతురు 3:12, 1యోహాను5:14,15.
- ✒ సత్యము, గ్రహించువాడు. యోహాను8:31,32.
- ✒ సత్యము, ధీర్ఘశాంతము మున్నగునవి గలవాడు యాకోబు1:25, గలతీ5:22
- ✒ శ్రమలలో ఆదరణ పొందును. రోమా8:18,28 2కొరింథీ1:3,4
- ✒ మరణానికి సంసిద్ధుడు. ఫిలిప్పీ1:21-24, 2తిమోతి4:6-8.
- ✒ పరలోక నిత్యజీవం వాగ్దానం చేయబడినది. 1యోహాను2:25, రోమా6:22.

### క్రీస్తుకు వెలుపటి మానవుడు

- ✒ సత్యమును అడ్డగించు దుర్నీతిపై దేవుని కోపము బయట పడుచున్నది. యోహాను3:19 రోమా1:18.
- ✒ దేవుని ఆత్మీయాశీర్వాదమునకు దూరమగును ఎఫెస్సీ1:3
- ✒ ఇహస్నేహవాంఛతో దేవునికి శత్రువగును యాకోబు4:4.
- ✒ ప్రార్థించుటర్హతయే లేని వాడు. సామెతలు28:9. యోహాను9:31.
- ✒ సత్యసంబధికాక దుర్నీతియందలి అభిలాషతో మోసగించు శక్తి గల వాడు.2థెస్స2:10, యోహాను18:38.
- ✒ అల్పకాల పాప భోగముననుభవించువాడు. హెబ్రీ11:25, 1యోహాను2:17.
- ✒ శ్రమలన్నియు తానే భరించవలె.2పేతురు3:12 సామెతలు1:22,31.
- ✒ చావుకు సిద్ధపడియుండలేడు. లూకా12:19,20. కీర్తనలు23:4.
- ✒ వీనికి మరణశిక్ష ప్రాప్తించును. మత్తయి25:46 2థెస్స1:19.

**నీ నడవడిక పై రెండు గుంపులలో దేనికి చెందును?**

### 'ధనాపేక్ష' సమస్త కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగిపోయి 'నానాబాధలతో' తమ్మును 'తామే పొడుచుకొనిరి'

**చ**దువబడిన దేవుని మాట అక్షర సత్యము. లోకాన అట్టి ధనాపేక్షుల్లో అది నెరవేతూనే ఉంది. నెరవేరి చెడి'పోయిన' వారిని చూసైనా మిగతావారు మార్పుచెందాలి. ఇది దేవునిచిత్తం. మార్పుచెందితే తమకున్నవన్నీ తాము తగువిధంగా అనుభవించగలరు. లేకుంటే తమకెంతో ఐశ్వర్యమున్నా, విల్లాలు, ప్యాలెస్‌లున్నా జీవితంలో అనుభవించేందుకు అవేవీ అక్కరకురావు. ఉపయోగపడనివైనా ఉపయోగించుకోలేనివైనా ఎన్నున్నా ఏం లాభం? ఆలోచించాలి. మనకు కలిగిన దాంతో తృప్తి పడాలి. అందులో సంతోషముంటుందన్నది దేవుడిస్తున్న భరోసా. ఇవిలేని జీవితాలు... "ఒకడు లోకమంతా సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే వానికేం ప్రయోజనము" అన్న యేసుక్రీస్తు మాటకు సాక్షులు. 'ధనాపేక్ష' సమస్త కీడులకు మూలము' అని మరోసారి గుర్తుచేస్తూ... **ప్రేమతో మీ బ్రదర్ వై. కనకరాజు**

**నమ్మాలి మీరు..!**

## దొరలు డబ్బులిస్తే చాలు!

వారి 'చెత్తరాతలు' తర్జుమా చేస్తున్న ధౌర్భాగ్యులున్నారు. వీరి బ్రతుకుల్లో వీరు దేవునికోసం వ్రాసిందేం లేదు. వీరికి దేవుని జ్ఞానమే ఉండదు. దొరల పుస్తకాలను వెతకడం.. వాటిని తర్జుమా చేస్తామంటూ, మీరు రాసిన జ్ఞానం ఇప్పుడిక్కడ వారికి ఎంతో అవసరం, ఈ జ్ఞానం లేక ఇక్కడెందరో నశిస్తున్నారంటూ ఒకటే పొగడ్తలతో దొరల దగ్గర అడుక్కుతినే దౌర్భాగ్యులను గురించే చర్చలు ప్రతీచోటా జరుగుతున్నాయి. దొరల్ని అడుక్కోవడం.. దాంతో వీరి పెళ్లాం పిల్లల్ని పెంచుకోవడం. ఇదీ తంతు. క్రైస్తవేతరుల్లోనే గాక అనేక క్రైస్తవుల్లో కూడా జరిగే చర్చలివే!

**ఆచరించాలి మరి..!**

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)

Head Office : Flat No. 208, Ramya Residency
Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040
Andhra Pradesh, India. 0891-2500976, 9490266640.

Branches : **MEDAK** (Sadasivpet) **HYDERABAD** (BHEL)
**SKLM** (Chilakapalem Jn.) & **EAST GODAVARI** (Samalkot Jn.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM | సంపుటి : 6 | సంచిక : 7&8 | ఎడిటర్ : వై.కనకరాజు | 2012 జనవరి 1-31 | పేజీలు : 4 | Page : I


క్రైస్తవనాడు
ప్రత్యేక సంచిక



**రెవ. పురుషోత్తమ చౌధరి**

**5-9-1803 - 23-8-1890**

## కవి సార్వభౌమ, కవి సామ్రాట్

## రెవ. పురుషోత్తమ చౌధరి ని

అప్పుడున్నవారు చూసారు... ఇప్పటివారు వింటున్నారు...
రేపు బుధవారం (01-02-2012) చూస్తారు!

ఇది విశాఖవాసులకో మహత్తరావకాశం!

నాడున్నవారికి ఆయన జీవితం ఓ సజీవ సాక్ష్యం.

నేడు మనకది ప్రత్యక్షంగా చూసే భాగ్యం!!

తప్పక రండి!!!

అందరికీ ఆహ్వానం

# పురుషోత్తమ చౌధరి జీవిత గాథ

**(నాటకం)**

వచ్చి చూసి ఆనందించండి

ప్రభుని సన్నుతించండి

**ఫిబ్రవరి 1, 2012 సా॥**
**6.30 గం॥లకు**

వంశీ నిరంజన్ కళాక్షేత్రం, హైదరాబాద్ వారిచే

వేదిక : **కళాభారతి (ఎ.సి.), ఆడిటోరియం,** పిఠాపురం కాలనీ, విశాఖపట్నం

### సాంకేతిక వర్గం :

**రచన, దర్శకత్వం :** శ్రీ బి.పి. ప్రసాదరావు, **ఆహార్యం :** శ్రీ మల్లాది గోపాలకృష్ణ, శ్రీ ఐ.సన్యాసిరావు, **నేపథ్య సంగీతం :** ప్రసాదరావు కోట, **పాటలు :** శ్రీ వి.కె. హెన్రి, **పద్యాలు :** శ్రీ గుమ్మడి గోపాలకృష్ణ, **రంగాలంకరణ :** శ్రీ రామశంకర శర్మ, **లైటింగ్ :** శ్రీ నాగుబాబు, **నిర్వహణ :** వై. మల్లికార్జునమ్.

### నటీనటవర్గం :

**పురుషోత్తము చౌధరి :** బి.పి.ప్రసాదరావు, **జగన్నాథాచారి :** సిహెచ్. శర్మ, **సాహు :** అప్పలస్వామి జి. **ఉప్పరామలింగడు :** టి.వి. సుబ్బారావు, **భాస్కర మహంతి :** జి.యాదగిరి, **సార్జంట్ :** శ్రీనాథ్, **తమిళ యువకులు :** మల్లాది గోపాలకృష్ణ, యం.డి. హుస్సేన్, సురేష్ కత్తి, వై. మల్లికార్జునమ్, **రాధామణి/మార్త :** శ్రీమతి సురభి ప్రభావతి, **హెలెన్‌నాట్ :** శ్రీమతి శ్రీలక్ష్మి.

తెలుగు క్రైస్తవ భక్తి సంకీర్తనాకారులు కవి సామ్రాట్ రెవ. పురుషోత్తము చౌధరి కీర్తనలు, రచనలు ప్రాచుర్యం చేయడానికి ఏర్పాటు చేయబడిన పురుషోత్తము చౌధరి మెమోరియల్ ట్రస్టు కొరకు ప్రదర్శింపబడుచున్న బెనిఫిట్ షో.

### ప్రవేశ విరాళం స్వచ్ఛందం

ఉదయం 10 గం॥ల నుండి కళాభారతి ఆడిటోరియం వద్ద స్వీకరింపబడును.
ఈ విరాళాలతో వచ్చిన పైకం పురుషోత్తము చౌధరి మెమోరియల్ ట్రస్టు మూలధనం అవుతుంది. దానిపై యేటేటా వచ్చే బ్యాంకు వడ్డీ క్రైస్తవ సాహిత్యాన్ని, సంగీతాన్ని ప్రోత్సహించడానికి వినియోగింపబడుతుంది.

[illegible] : [illegible],
[illegible],
[illegible] : 5004404, [illegible], [illegible]13.

**వివరాలకు**
**98481 90731**
**9666690731**

## "చౌధరి జీవిత చరిత్ర" నాటకం



బి.పాల్ ప్రసాద్ ప్రొఫెషనల్స్ రచించి హైద్రాబాద్‌లో ప్రదర్శించిన నాటకాన్ని విశాఖలో ప్రదర్శించమని కోరడం, ప్రసాద్‌గారి ట్రూపువారు అంగీకరించడం జరిగింది. ఇది చౌధరి స్మారకనిధి సేకరణ కోసం ప్రదర్శిస్తున్న నాటకం (దీవఅవటఖ్ రాష్ట్రశీఫ) ఫిబ్రవరి 1, 2012న "కళాభారతి" విశాఖపట్నంలో జరుగుతుంది. దీనికి 1000మంది క్రైస్తవ మిత్రులు వెయ్యేసి రూపాయలు పెట్టి టికెట్టు కొంటే పది లక్షలు అవలీలగా సేకరించవచ్చునని ట్రస్టు, వర్కింగ్ కమిటీల సభ్యుల క్రైస్తవ విశ్వాసం. ఒక్కరు ఎన్ని టికెట్లయినా తీసుకుని సహకరించవచ్చు. ఇప్పటికి నేను దేవుడు నాకిచ్చిన దానిలోనుండి లక్ష రూపాయలతో ట్రస్టు ప్రారంభించాను. ఆపైన నా మిత్రుల వద్దనుండి రూ. 1.5 లక్షల వరకూ సేకరించి ట్రస్టు ఎకౌంటులో వేశాను. అది నా ఒంటరి పోరాటం. ఇప్పుడు విరివిగా సహకరించమని ట్రస్టు, వర్కింగ్ కమిటీ వారందరం కలసి మనవి చేస్తున్నాం. ట్రస్టును ప్రోత్సహించి క్రైస్తవ శాస్త్రీయ సంగీత సాహిత్యాలు మరుగున పడిపోకుండా ఆదుకోండి.

మీ తోటి సాహిత్య సంగీత అభిమాని
**డా. ఎన్.జయకుమార్ రావు**

## చౌధరి - జీవిత రేఖా చిత్రం

| | | |
|---|---|---|
| **జననం** | : | సెప్టెంబరు 5, 1803 |
| **జన్మస్థలం** | : | ఒరిస్సా, గంజాం జిల్లా, పర్లాకిమిడి తాలూకా, మదనాపురం గ్రామం |
| **తల్లి** | : | సుభద్రాదేవి |
| **తండ్రి** | : | కూర్మనాథ చౌధరి |
| **ఉద్యోగం** | : | పర్లాకిమిడి రాజుల ఆస్థానంలో, నాలుగు (చౌ) ఇలాకాలకు బాధ్యత వహించి (ధరించి), మిరాశీదారులుగా (రెవెన్యూ అధికారులుగా) శిస్తులు వసూలు చెయ్యడం. అందుకే "చౌధరి" అనేది హోదా. |
| **ఇతర ప్రతిభలు** | : | రచయితల కుటుంబం, కవులు గాయకుల వంశం. |
| **బాల్యం** | : | కులవృత్తి, పద్యగద్య రచనలు, శతకాల పరంపర |
| **యవ్వనం** | : | కుల నిర్మూలన ఉద్యమం |
| **సత్యాన్వేషణ** | : | అవధూత అవాలని, (దిగంబర సన్యాసులు), వేద పరిశోధన, అసంతృప్తి. |
| **యేసుక్రీస్తుతో పరిచయం** | : | 1825 హెల్లెనాట్ దొరసాని, (శ్రీకాకుళం రెజిమెంటు) ఇచ్చిన "మంగళవార్త" అని విలియంకేరి వ్రాసిన కరపత్రం, సిరంపూర్‌లో అచ్చయినది. |
| **క్రైస్తవ్యంతో పరిచయం** | : | విశాఖపట్నంలో కమాండరు బ్రైట్ దొర ఇచ్చిన కొత్తనిబంధన గ్రంథం. |
| **1833లో మార్పు** | : | యేసు ప్రభువును స్వంత రక్షకుడిగా స్వీకరించి, జంధ్యాన్ని త్యజించడం, 1833లోనే కటక్‌లో బాప్తిస్మం. |
| **వివాహం** | : | 20 యేళ్ల వయసులో. భార్యకు అప్పుడు 9 సంవత్సరాలె వయసు. |
| **భార్యపేరు** | : | రాధామణి. మేనమామ కూతురు. |
| **శ్రమలు** | : | తల్లిదండ్రులు, అన్నావదినెలు, బంధుమిత్రులు వెలివేశారు. అవమానాలు, చిత్రహింసలు ఇంటి నుండి వెళ్లగొట్టడం. |
| **1835-1836** | : | భార్య ఆయన్ని వెంబడించింది. ప్రభువును అంగీకరించింది. బాప్తిస్మం తీసుకుంది. |
| **సువార్తయాత్రలు** | : | 4వేల మైళ్లు నిరాడంబరంగా కాలినడక యాత్రలు. పది సంవత్సరాల నిర్విరామ సేవ. ఒరిస్సా, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో 129 ఊళ్లు. |
| **సంతానం** | : | ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు. |
| **1851** | : | భార్య రాధామణి మరణం |
| **బంధువుల బాప్తీస్మం** | : | సోదరి పిల్లలను పెంచడంలో సహకరించింది. తరువాత క్రమేపి ఇతర బంధువులు, అన్నగారి ఇద్దరు కొడుకులు గూడా బాప్తిస్మం తీసుకున్నారు. |
| **మరణం** | : | 1890. |

(ఇది ప్రస్తుతం అందుబాటులోనున్న సమాచారం)

# పురుషోత్తమ చౌధరి : కవి. గాయకుడు. బోధకుడు

**"అతడు ఒంటరియైయుండగా నేనతని పిలిచితిని." యెషయా 51:1,2.**

చౌధరికవి క్రైస్తవ శాస్త్రీయ సంగీత ప్రియులకు తండ్రి. చౌధరి పురుషోత్తమును తనవారందరు వెలివేయగా ఒంటరైపోయినపుడు దేవుడు పిలిచాడు. చెక్కబడిన రాయి (ఛాందస హైందవ్యం). ఆ కవికి, ఆ పాస్టరు గారికి (చౌధరిగారు అభిషేకించబడిన రెవరెండు). ఆ సుప్రసిద్ధ సంగీత సామ్రాట్టుకి, కవి సార్వభౌముడికి, ఆంధ్రులందరం సగర్వంగా చెపుకొనదగినవారసులం. "ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు"గా సంకలనం చేసిన పుస్తకంలో ఎన్నో కీర్తనలు ఆయన రచించినవే. కఠినభాష, జటిలభావం. అయినా, 200 సంవత్సరాలనుండి క్రైస్తవలోకం పాడుకుంటూ వుంది. కొంత అర్థమవుతుంది, కొంతకాదు. అయినా భక్తిపారవశ్యంతో సంఘాలలో బృందగానంగా ఆరాధనా సమయాలలో ఆలపించేవారు. ఆయన పాటలన్నీ బహుళప్రాచుర్యం గలవి. ఈ పాటలు శాస్త్రీయరాగబద్ధంగా శృతిలయలతో పాడుకునే పాటలు. ఇప్పుడు స్వరబద్ధంగా కూడా ("స, రి, గ, మ, ప, ద, ని, స" లతో) పాటకచేరీలు నిర్వహిస్తున్నారు. పాత క్రైస్తవ సంగీత సాహిత్యాలను మరుగునపడనివ్వం. మళ్లీ ప్రాణం పోద్దాం. అందుకే ఈ ట్రస్టుబృహత్ప్రయత్నం.

హిందూ కర్నాటక సంగీతజ్ఞులు క్షేత్రయ్య, త్యాగయ్య, అన్నమయ్యలకు దీటుగా వ్రాసిన క్రైస్తవ కవి గాయకుడు అని పండితులు చౌధరి సంకీర్తనలకు యోగ్యతా పత్రాలు ఇచ్చారు. ఆయన కీర్తనలు ఆణి ముత్యాలు. భావం తెలుసుకొని పాడుకుంటే, మధురాతి మధురంగా ఉంటాయి. అర్థంకాని పాటలకు ఇప్పుడు ప్రతిపదార్థం, తాత్పర్యాలతోసహా సులభవాడుక భాషలో ఒక చౌధరి కీర్తనల సంకలనం కూడా త్వరలో ప్రచురింప బోతున్నాం. చౌధరి గారి జీవిత రేఖాచిత్రం ఈ పత్రంలో చూడవచ్చు.

---

## కవి సార్వభౌమ, కవి సామ్రాట్
## రెవ. పురుషోత్తమ చౌధరి స్మారక నిధి
## ట్రస్టు ఆశయాలు - లక్ష్యాలు

1. క్రైస్తవ సాహిత్యాన్ని, సంగీతాన్ని ప్రోత్సహించడం
2. ప్రతియేటా సెప్టెంబరు 5న చౌధరి జయంత్యుత్స వాన్ని నిర్వహించడం
3. చౌధరి గారు పాస్టరుగా పనిచేశారు గనుక ప్రతియేటా 4గురు లేక 5గురు పాస్టర్లను సత్కరించడం, రూ.1000 వరకు నగదు బహుమతి ప్రదానం
4. కవులను సన్మానించడం, వర్ధమాన కవులను ప్రోత్సహించడం.
5. ఆంధ్రక్రైస్తవ కీర్తనలలోను చౌధరి గారి పాటలలోను పాటల పోటీ నిర్వహించడం
6. స్మారకనిధి నిర్వహణకు అవసరమయ్యే నిధులను సేకరించడం
7. స్మారక నిధి అసలు మొత్తాన్ని ఫిక్సడ్ డిపాజిట్‌లో ఉంచి, దానిపై వచ్చే వడ్డీని మాత్రమే ఖర్చు చెయ్యడం
8. రాష్ట్రంలో చౌధరి ట్రస్టులో సభ్యులుగా చేరిన సంఘాలలో ప్రతీయేటా సెప్టెంబరు 5వ తేదీన చౌధరి జయంతిని నిర్వహిస్తూ, ఆంధ్రక్రైస్తవ కీర్తనలలో పాటల పోటీలు నిర్వహించి, బహుమతులను ప్రదానం చేసినవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల ఖర్చు ట్రస్టు నుండి చెక్కు ద్వారా పంపించడం
9. క్రైస్తవ నేపథ్యంలో వ్రాసిన ఉత్తమ కథ/నవల/ కవితకు రూ.20,000 బహుమతి ఇవ్వడం
10. మన రాష్ట్రంలో ఏ యూనివర్సిటీలోనైనా తెలుగు క్రైస్తవ రచనలమీద పరిశోధన చేసే రీసెర్చి స్కాలర్స్‌కు యూనివర్సిటీ వారిచ్చే స్కాలర్‌షిప్‌కు తోడుగా, ట్రస్టు నుండి సంవత్సరానికి రూ.5వేలు చొప్పున 3 సంవత్సరాల వరకు ట్రస్టు స్కాలర్‌షిప్ ఇవ్వడం, దీనిద్వారా సాహిత్య విలువలను పెంపొందించడం, సాహిత్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది.

# ట్రస్టు పూర్వాపరాలు - స్మారక నిధికి విరాళాలు

అది 2003వ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేది. నాడు పురుషోత్తమ చౌధరి ద్విశత జయంతి. భావస్వారూప్యంగల కొందరం చేతులు కలిపి యేసు ప్రభువుని చాలాకాలం ప్రార్థించి, ఆయన ఆమోదం తీసుకుని, ప్రణాళిక సిద్ధంచేసి, విశాఖ వై.యం.సి.ఎ. ఆధ్వర్యంలో, ద్విశత జయంత్యుత్సవాలకు ఆది పలికాం.

QMB Church, Trinity Lutheran Church, Calvary Baptist Church, Union Chapel, మరికొన్ని స్థానిక సంఘాలు, ఎ.ఎం.జి. ఇండియా ఇంటర్నేషనల్ ప్రేమపూర్వకంగా విరాళాలు అందించాయి. కొందరు మిత్రులు వ్యక్తిగతంగా సహకరించారు. ఒకరిద్దరు అమెరికాలో స్థిరపడ్డ బంధువులు కూడా పంపించారు. డబ్బంతా వై.యం.సి.ఎ. ఎకౌంట్‌లోవేసి, ఖర్చుపెట్టాం. నాచేతికి చాలా ఆముదం అంటుకున్నదన్న విషయం అప్రస్తుతం. ఏదేమైనా చక్కటి ఉత్సవంగా చేశామన్నది ప్రధానం, సంతృప్తి.

3 రోజులు కళాభారతి (ఎ.సి. ఆడిటోరియంలో) కళగట్టిన రంజింపజేసిన సంగీత సాహిత్య సన్మానసభలు. చౌధరి గారి కీర్తనల స్వరబద్ధ సంగీత కచేరి. చౌధరి గారి మీద పరిశోధన గ్రంథాలు వెలయించిన ముగ్గురికి ఘన సన్మానాలు. దానికి అనుసంధానంగా మరుసటి సంవత్సరం, గురజాడ కళాక్షేత్రంలో 5000 మందికి సువార్త సభలు సన్మానాలుకాక క్రైస్తవ సంగీత సాహిత్యా లపై భారతీయ నృత్యరీతుల పై కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. అప్పుడు అందరికీ నేను సభాముఖంగా చేసిన వాగ్దానాలు: చౌధరి పేరున స్మారక నిధి ఏర్పాటు చేస్తాం. చౌధరి ప్రతిమను నగరంలో ప్రతిష్ఠించుతాం. రాష్ట్రమంతటా క్రైస్తవ సంఘాలు చౌధరి జన్మదినాన్ని పాటించేలా చేద్దాం. ప్రతిమ ప్రతిష్టకు పెద్దమొత్తంలో డబ్బులు రెడీ. పనేజరగలేదు. వృద్ధాప్యం వల్ల నేను జి.వి.ఎం.సి. చుట్టూ తిరగలేకపోతున్నాను. దాన్ని ట్రస్టు సభ్యులు ఆసక్తిగల మిత్రులు చేపడతారని ఆశ.

ట్రస్టు ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్రంలో చౌధరి జీవిత సంగీత సాహిత్యాల ప్రభంజనం వీచడం మొదలైంది. సెప్టెంబర్ 5, 2003 నుండి నేటి వరకూ వై.యం.సి.ఎ.లో టీచర్స్ & ప్రీచర్స్ డే గా పాటిస్తున్నాం. అందర్నీ ఆ దిశగా ప్రోత్సహిస్తున్నాం. అందులో భాగమే ధనసేకరణకై ఈ వినతిపత్రం.

చౌధరి ట్రస్టుకు 12 లక్షలు కావాలి. సంవత్సరానికి ఎఫ్.డి.లపై ఇంచుమించు లక్ష రూపాయలు వడ్డీగా వస్తుంది. దానిని మాత్రమే సాలీన కార్యక్రమాలకు వినియోగిస్తాం. మూలధనాన్ని ముట్టం. లక్ష్యాలు – ఆశయాలు వ్రాసిన దగ్గర వివరాలు చదవచ్చు.

**TRUST BOARD**

**Dr. N. Jayakumar Rao**
*(Founder / Chairman)*

**Mr. G. Mathew Peter**
*(Secretary)*

**Dr. P. Stany Sundar Raj**
*(Hon. Teasurer)*

Rev. Dr. Arunkumar K. Mohanty
Mr. Rolland Williams
Prof. V. Abraham
Mr. Sam Cherian Karuvelly
Mr. P. Prakash Benhur
Rev. G. Steven Peter
Rev. G. Isaiah
Dr. P. Ravi mohan
Mr. B.V. Chandra Bob
Mr. P. Daniel Deena Kumar
Mr. K. Amar Paul Jairaj
Mr. K.S. Chandra Sekhar

**Working Committee**

Rev. V. Kumar Das
Mr. G.N.J.Paul Raju
Mr. T. Mohan Rao
Mr. T. Guruswamy
Mr. Vincent George

# విన్నారు సరే.! ఇక చూసేందుకు రండి..!



'రెవ. పురుషోత్తమ చౌధరి' .. ఈ పేరు ఆంధ్ర క్రైస్తవ కీర్తనాభిమానులకు ఓ 'మెచ్చు'తునక. మరుపురాని కవి. మరువలేని అక్షర సజీవసాక్ష్యం. భావితరాలకు పద సంపద. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఓ నాలుగు దశాబ్దాలకు ముందున్న క్రైస్తవసాహిత్యాభిమానుల ప్రగాఢ నమ్మకం. ఆ మాటలు అక్షర సత్యాలై నేడున్న వారినీ పురిగొల్పుతున్నాయి. ఆ పద సంపద అందరికీ చేరువయ్యేట్లు కృషిచేస్తున్న వారెందరో ఉండొచ్చు కానీ వారిలో అగ్రగణ్యులు డా. నూకతోటి జయకుమార్రావు అని చెప్పక తప్పదు. విశాఖలో రెవ. పురుషోత్తమ చౌధరిని గుర్తుచేస్తూ ఆయన జరుపుతున్న కార్యక్రమాలే అందుకు నిదర్శనం. రెవ. పురుషోత్తమ చౌధరి నాడున్న వారికి సజీవ సాక్ష్యమై క్రీస్తును తన రచనలలో సుసంపన్నం చేసారు. అనేకులకు చేరవేసారు. నేడున్నవారు అవి వింటున్నారు, పాడుతున్నారు. కానీ ఏదో ఓ బాధ.. ఆయన్ను చూడలేకపోయామని. ఆయన జీవన విధానమెలా ఉండేదోనన్న ఆలోచనల్లో పుట్టే ఊహలే ఊరటగా సరిపెట్టుకోవడం మినహా ఏం చేయగలం? ఆయన్నెలా చూడగలం? అన్న తరుణంలో నేడు ఈ నాటకం వారికాలోటు తీర్చనుంది.

రెవ. పురుషోత్తమ చౌధరిని గూర్చి వినటమే మిగిలున్న సమయాన చూసే భాగ్యం కల్పించే నాటక ప్రదర్శన ఎంతైనా అభినందనీయం. ఇది విశాఖ ప్రాంత సాహిత్యాభిమానులు సంతోషానందాలతో వేనోళ్ల పలుకుతున్న మాట. విశాఖ క్రైస్తవులకు ఈ నాటక ఓ కొత్త అనుభవం. అది రాబోవు రోజుల్లో మరిన్ని సంచలనాలకు నాంది కావాలని కోరుతున్న క్రైస్తవులెందరో! అందరు ఆ కోరికనూ బలపర్చాలి! ఇప్పటి, భావితరాల వారికది సంభ్రమాశ్చర్యం కావాలి!

★ 'ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము.... మా కొరకు ప్రార్థించుడి'

*WITH THE BEST COMPLIMENTS*

FROM

# AMG INDIA INTERNATIONAL

*VISAKHAPATNAM*

## AMG SERVICES :

**HEALTH:** Health Clinics; T.B., Gynaecological, Leprosy, Eye, General and Multi-speciality Hospitals, Medical camps -- Polio, Gynaecology and Cancer, HIV/AIDS. DOTs Programme for TB victims in rural areas. Mobile Clinics for Tribal areas & slums. Leprosy Rehabilitation centers. Polio surgeries and Rehabilitation. Physio-therapy, Calipers, Crutches, Wheel Chairs, Special Shoes for Polio and Leprosy victims. Monthly Rations to Leprosy victims, T.B., HIV/AIDS patients and the Blind, Day Care Centres for the aged. Bore-wells to provide drinking water for healthy living.

**EDUCATION:** Free Residential Schools, Day Student -- Primary and High Schools (E.M. & T.M.), Junior Colleges; Degree College; B.Ed. Colleges; VTCs; I T C with 11 Trades; Integrated Education for the Polio affected the Blind, Slum-dwellers, Fishermen, Tribals and Stone Quarry & Lime Quarry child Labour. Monthly Educational Support to Children of Farmers who committeed suicide, Children of HIV/AIDS patients; Blind Persons; Children of Life Prisoners; Children of unwed mothers etc. and support to poor students in general and professional courses. Adult Education centers.

**CHILD CARE :** Milk Distribution to malnourished infants; Mid-Day Meal Centers for Children in slums -- Medical Help and Clinics, care for the street children and their rehabilitation.

**COMMUNITY DEVELOPMENT:** Financial help / support to Aged Women and unwed Kalavanthulu women; Marriage Help to children of the poor and Kalavanthulu; Medical Help for poor patients; Housing Colonies for weaker sections; Leprosy Victims; Kalavanthulu; Oldage Homes; Street Children Homes, vocational training for girls of vulnerable age.

**EMERGENCY RELIEF :** Distribution of Relief materials to victims of Tsunami, Fire, Flood, Famine, Cyclones, help in Pushkaras. Housing Help for Tsunami, Fire, Flood and Cyclone Victims. Relief materials are clothing, cooking vessesls, plates & glasses, rice, Oil, Soaps, Towels, Bed sheets etc.

**SPIRITUAL WORK:** National Workers; Newspaper Evangelism, Bible College; Gospel Meetings; Van Evangelism; Women Retreats; Youth Camps; Ministry through books & periodicals.

**SPECIAL PROJECTS:** Financial Assistance for Roads; Drains; Water Reservoirs - Drinking Water in slums; Medical Equipment to Govt. Gen. Hospitals; Renovation of Govt. Hostels; Auditorium at Acharya Nagarjuna University. Water supply at Chilakaluripeta.


ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## రత్నాలు రాశులు — మత విశ్వాసాలా? మంచిపనులా? ఏవి ముఖ్యం?

జటిలమైన ఈ ప్రశ్నకు జవాబు చెప్పడం చాలా కష్టం. దేవుడిని నమ్మితే మనకు మంచి జరుగుతుంది అనేది మత విశ్వాసం. ఇదే విషయాన్ని అన్ని మతాలకు సంబంధించిన పవిత్ర వేదాలన్ని ప్రబోధిస్తున్నాయి. మొదటి విషయం దేవుడు వున్నాడు అని నమ్మడం. రెండవ విషయం ఆయనను కొలవడం. ఈ కొలవడాన్నే పూజించడం, ఆరాధించడం అంటాం. దేవుడికి అనేకమైన పేర్లు ఎలా వున్నాయో పూజలలో కూడ అనేక విధానాలు వున్నాయి.

కొందరు - వేదం చదివితేచాలు, లేక వింటేచాలు మోక్షప్రాప్తి జరుగుతుంది - అంటారు. మరికొందరు చదవడం, వినడం మాత్రమే కాదు, అందులోని సూత్రాలను పాటించాలి అంటారు. వేదాలను వల్లిస్తే స్వర్గానికి వెళ్ళగలం అనేది ఒప్పుకోదగిన మాటకాదు. దెయ్యాలు కూడా వేదాలు వల్లిస్తాయి. అలాగైతే చదువులేనివారి సంగతేమిటి? నిరక్షరాస్యులు చదవలేరు, పలకలేరు గదా, అందుకని వారు నరకానికి పోతారా?

ఈ ప్రశ్నకు మత్తయి అని పేరున్న యేసుక్రీస్తు శిష్యుడొకరు వ్రాసిన "శుభవార్త" అనే పుస్తకంలో 5వ అధ్యాయం 16వ వచనంలో జవాబు దొరుకుతుంది. "తోటి మానవులు మీరు చేసే మంచి పనులనుచూసి ఈశ్వరుణ్ణి సన్నుతించాలి. "మీరు ప్రకాశించే దివ్వెలలాగ ఉండాలి."

క్రైస్తవ సత్యవేదంలో మరోచోట "క్రియలులేని విశ్వాసం మృతము" అని వ్రాసివుంది. క్రియలు అంటే దైవంలో నమ్మిక ఉంచడం, అమృతం అంటే మృతము లేనిది, మోక్షం అని దాని అర్థం. దేవుడంటే నమ్మకంలేనివారు దైవాజ్ఞను మీరి హత్యలు, నేరాలు ఘోరాలు చేసేవారు కూడా పేదలకు, దానధర్మాలు చేస్తూవుంటారు.

ఇప్పుడు మీరే జవాబు చెప్పండి. మత విశ్వాసాలా? మంచిపనులా? ఏవి ముఖ్యం? ఇక్కడ ప్రస్తావించిన బైబిల్‌సత్యవేదవాక్యాలు ఇవి రెండూ వుంటేనే మోక్ష ప్రాప్తి అని నొక్కి వక్కాణిస్తున్నాయి. చదివే ఆసక్తి గలవారు మాకు వ్రాస్తే క్రీస్తు జీవితం ఆయన ప్రబోధాలు, వాటిపై మంచి వ్యాఖ్యానాలు చెడ్డవిమర్శలు వున్న ఒక గ్రంథాన్ని ఉచితంగా పంపిస్తాం. ఈ క్రింది అడ్రస్‌కు వ్రాయండి.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# FREE BIBLE BOOKS

**WRITE / SMS TODAY**




**Bro. S. VIJAYA PRAKASH**
58-24-22, Sanjeevayya Nagar
Rajahmundry - 533105





**Phone : 0883-2463541 Cell : 9346952065**








ఎ.ఎం.జి. డైరెక్టర్ రెవ. డా. అరుణ్‌కుమార్ కె. మహంతిని సన్మానించిన విశాఖ అధికారులు, క్రైస్తవనాయకులు.



పాస్టర్ ప్రవీణ్ సిస్టర్ షారోన్ దంపతులు ముఖ్య ప్రసంగీకులుగా విశాఖలో 'ఉజ్జీవం' సభలు జరిగాయి. ఈ సభల్లో బేతని సంఘ నాయకుడు పాస్టర్ పి. యేసుపాదం సన్మానించబడ్డారు. ఈ సభలను గతేడాది నిర్వహించిన బ్రదర్ తిమోథి (బాబి) ఈ ఏడాదీ నిర్వహించారు. ఈయన పాస్టర్ పి. యేసుపాదం బంధువే.

పై రెండు కార్యక్రమాల సంపూర్ణ వివరాలు వచ్చే సంచికల్లో ఇస్తాం. - ఎడిటర్

## ఆల్ఫా పబ్లిక్ స్కూల్ క్రిస్మస్

<u>**విజయనగరం :**</u> ఆల్ఫా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జి. శ్రీధర్, ఉపాధ్యాయులు క్రిస్మస్ వేడుకలను జరిపారు. పిల్లలకు ప్రభువును గూర్చి విశదీకరించారు. గిఫ్ట్‌లను అందజేసారు. ఆ ప్రాంతీయులకు ప్రేమ విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ కనకరాజు క్రీస్తును గూర్చి పిల్లలకు అర్ధమయ్యేట్లు తెలిపారు.



నీవు నిర్మించిన ఓ పాకో, పెంకుటిల్లో, రేకుల షెడ్డో, మేడో, బిల్డింగో లేక ప్యాలెస్సో కాదు. నీవు, నేను మనందరం కలిస్తేనే సంఘం. అదే క్రీస్తుకు శరీరం. ఆ శరీరానికి ఆయనే శిరస్సు. 'సంఘం' అన్నదానికి పరిపూర్ణ నిర్వచనమిదే. ఆ 'సంఘం' లోనున్న వారే యేసుక్రీస్తుకి సహోదరులు, సహోదరీలు. వారు క్రీస్తువారు. వారి క్రీస్తు దేవునివారు. ఇదే బైబిలు చెప్పిన నిజం –వైకెయార్

**ఇది గతేడాది 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడింది. దీనిపై చాలామంది స్పందించారు. వివరణ ఇంకా బాగా ఇస్తే బాగుండేదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కొందరైతే 'క్రైస్తవనాడు' దీనికి వ్యతిరేకమా అని కూడా ప్రశ్నించారు. వారందరి సందేహాలను తీర్చే వివరణ బైబిల్ ప్రకారం ఫిబ్రవరి 'క్రైస్తవనాడు'లో చదవండి.**

**బైబిలును మరింత నేర్చుకోవాలన్న ఆసక్తిగల వారికి మాత్రమే!**

## బైబిలుపై ప్రతి ప్రశ్నకు, సందేహానికి జవాబు!

ఇకపై సులువు!!

**ఈ గొప్ప అవకాశాన్ని విడువకండి! సద్వినియోగం చేసుకోండి!!**

<u>**మీరు విశాఖవాసులైతే?**</u> మీకో మహత్తర అవకాశం. <u>**'ప్రతి ఆదివారం'**</u> సాయంత్రం **5** నుంచి **9** గంటల వరకు మీ ప్రశ్నలకు, సందేహాలకు తగు సమాధానాలిస్తారు.

<u>**దూరప్రాంతీయులైతే?**</u> మీరు విశాఖ వస్తే ఫోన్ చేయండి. 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజును కలిసి తగు జవాబులు పొందొచ్చు. లేదా మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్మల్ని కలుస్తారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గలవారందరూ అవకాశాన్నిబట్టి వినియోగించుకోవచ్చు.

ప్రశ్నలు సందేహాలపై విశాఖ కార్యాలయానికి వ్రాయండి. 'క్రైస్తవనాడు'లో జవాబులు చదవండి




## ...పరీక్షించుకో!

## ధనం కోసమా లేక దైవం కోసమా?!



**ఇతరులను, క్రైస్తవులను మీ ఫోన్ ద్వారా పలుకరించేది లేక దర్శించేది ధనం కోసమా లేక దైవం కోసమా?!**

<u>**ధనంకోసం :**</u> **ఆయాచితంగా సహకరించమనుట లేక మరే విధంగానైనా ధన సంపాధనకై ప్రయాసపడుట ఈ కోవకు చెందేవి.**

<u>**దైవం కోసం :**</u> **వాక్యాన్ని మరింత ఎరుగుట. వాక్యంలో బలపడేందుకు ప్రశ్నలు, సందేహాలు నివృత్తి చేసుకొనుట. సువార్త చెప్పేందుకు ఆయత్తపడుట ఈ కోవకు చెందేవి.**

**(పై రెండు అంశాలకు చెందేవి ఇంకా ఉన్నాయి. టూకీగా ఇచ్చాం)**

**ఇప్పుడాలోచించండి! సరిచూచుకోండి!! సరిచేసుకోండి!!!**

**మీరు దేనికోసం ఇతరులతో, సహోదరులతో టచ్‌లో ఉంటున్నారో! సంప్రదిస్తున్నారో!**

ఇచ్చిపుచ్చుకొనుట తప్పుకాదు. ఇవ్వండి. అడగండి.. పొందండి.

**టిప్స్**

- ఆహార పదార్థాల్లో చేరిన మసాలాలు, వెల్లుల్లివల్ల నోటి దుర్వాసన రాకుండా ఉండాలంటే ఒక యాలక్కాయను నోట్లో పెట్టుకుని నమలాలి.
- బట్టలపై పసుపు మరకలు ఏర్పడినప్పుడు గ్లిజరిన్‌తో రుద్ది ఒక గంట ఉంచి ఆ తర్వాత ఉతికితే మరకలు తొలగిపోతాయి.
- గ్యాస్ వెలిగించే లైటర్ పని చేయకపోతే అందులో ఒక చుక్క పెట్రోలు వేసి శుభ్రం చేస్తే, చక్కగా పని చేస్తుంది.

★ తన రక్షకుడైన దేవుని వలన ఆశీర్వాదము నొందును

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20